నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
మంగళవారం 25 జులై 2023

పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎస్సైలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఇటీవల బదిలీలు జరిగిన ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హన్మకొండలోని కమిషనరేట్‌లో కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు టాస్క్‌ఫోర్స్ ఎస్సై డి. దేవేందర్, జఫర్‌గఢ్ ఎస్సై ఐ. శంకర్‌నాయక్, ఆర్‌ఐ శ్రీధర్‌లు పూలమొక్కలు అందచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చేతుల మీదుగా ఎస్సైలు స్టార్స్ అందుకున్నారు. పదోన్నతులతోపాటు బాధ్యతలు పెరుగుతాయని, విధులను పారదర్శకంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిషనర్ కోరారు.





అకస్మాత్తుగా తాపీ మేస్త్రి మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామంలో సోమవారం ఇల్లందుల రవి(42) అనే తాపీ మేస్త్రి అకస్మాత్తుగా మృతిచెందాడు. ఉదయం 5 గంటలకు పడుకున్నోడు పడుకున్నట్టుగానే మతి చెందాడని, అతని భార్య లక్ష్మి, ఇద్దరు బిడ్డల రోదనలు మిన్నంటాయి. కాటాపూర్ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. తాపీ మేస్త్రి రవి మృతితో వారి కుటుంబం అనాధగా మారింది. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా రవి మృత దేహానికి తాపీ మేస్త్రీల సంఘం నాయకులు పూలమాలు వేసి నివాళి అర్పించారు.



పంట నష్ట నివారణ సర్వేలో అక్రమాలు !

వ్యవసాయ అధికారుల చేతివాటం ?
డబ్బులు ఇచ్చిన వారి అకౌంట్ లోకే నష్టపరిహారం డబ్బులు
అసలైన లబ్ధిదారులకు మొండి చేయి

నవతెలంగాణ-చిట్యాల

రైతుల పంట నష్ట నివారణలో పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని పంట నష్టపోయిన రైతులు ఆరోపిస్తున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో మండల వ్యవసాయ అధికారులు పంట నష్ట పోయిన రైతుల వివరాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు రైతుల పంట నష్టాన్ని సర్వే చేసి నమోదు చేయడంలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వారి పేర్లను మాత్రమే నమోదు చేసి నిజంగా నష్టపోయిన రైతులకు తీవ్రమైన అన్యాయం చేశారని పంట నష్టపోయిన మొక్కజొన్న వరి పంట రైతులు ఆరోపిస్తున్నారు.

మండల వ్యాప్తంగా మొక్కజొన్న, వరి, మిర్చి, పంట నష్టపోయిన 960మంది రైతుల పేర్లను నమోదు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇందులో సుమారు 870 మందికి పంట నష్టపరిహారం పడినట్లు పేర్కొన్నారు. ఇందులో వరి పంట, మొక్కజొన్న లేని రైతులకు సైతం నష్టపరిహారం అందాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని వారి వ్యక్తిగత దగ్గరి వారి పేర్లను అర్ధరాత్రి వరకు నమోదు చేసి నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందని రైతులు ఇలేటి శ్రీనివాస్, బుర్ర సురేష్ రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.



నష్టపరిహారం అందలేదు : రైతు కొంగర సదాశివరావు

నేను నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను. అకాల వర్షాల వడగండ్ల వాన కారణంగా పంట పూర్తిగా నష్టపోయింది. ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలిపాం. వారు వచ్చి సర్వే చేశారు. కానీ మా పక్కనున్న పంట నష్టపోని రైతులకు నష్టపరిహారం అందింది. నాకు మాత్రం ఎలాంటి పంట నష్ట పరిహారం రాలేదు. అసలైన నష్టపోయిన రైతులకు అన్యాయం జరిగింది. వ్యవసాయ అధికారులు సర్వేల్లో పలు అవినీతి అక్రమాలకు పాల్పడి మాకు అన్యాయం చేశారు.



దరఖాస్తు చేసుకున్నా డబ్బులు రాలేదు : బుర్ర శ్రీనివాస్, రైతు

నేను రెండు ఎకరాల్లో మిర్చి పంట వేశాను. అకాల వర్షానికి వడగళ్ల వానికి పూర్తిగా పంట నష్టం వాటిల్లింది. ఆర్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు పంట నష్టం సర్వే చేశారు. నేను దరఖాస్తు చేసుకున్నప్పటికీ డబ్బులు అకౌంట్‌లో పడలేదు. ఉన్నతాధికారులు చొరవ చూపి డబ్బులు పడేలా చూడాలి.



ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి ధరఖాస్తులను అదనపు కలెక్టర్ వైవి గణేష్, ఆర్డీఓ కే సత్తపాల్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు. ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమంలో 30 రెవెన్యూశాఖ, 14 పెన్షన్లు, 15 2బిహెచ్ కే, 19 ఇతర ఫిర్యాదులు కలిపి మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మరో మూడు రోజులు భారీ వర్ష సూచనలు ఉన్నాయన్న వాతావరణ శాఖ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, జిల్లాలో భారీ వర్షాలు నమోదైన ప్రాంతాల్లో మండల ప్రత్యేక అధికారులు పర్యటించాలన్నారు. డ్రైనేజ్ ప్రవాహాలలో ఆటంకం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని పర్యవేక్షించాలని సూచించారు. ఉద్యోగుల హాజరు ములుగు వెలుగులో యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రసూన రాణి, ఏటీడీవో దేశిరం, పశు సంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, డీఆర్‌డీఓ నాగపద్మజ, సీపీఓ ప్రకాష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి రవి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా విద్యుత్‌శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి వెంకటరమణ చారి, జిల్లా మార్కెటింగ్ అధికారి సుచరిత, ఎల్డీఎం రాజ్ కుమార్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సర్దార్ సింగ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కాళోజి ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ - హన్మకొండ

కాళోజీ ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం ఉండాలని, కాళోజీ కళాక్షేత్ర నిర్మాణం పై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులపై సోమవారం కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళోజీ ప్రాముఖ్యత, విశిష్టత చరిత్ర తెలిపేలా నిర్మాణ పనుల్లో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాళోజీ రచనలు, పుస్తకాలు, వస్తువులు ప్రత్యేకంగా పొందుపరచాలని సూచించారు. కాళోజీ జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ రూపొందించి ప్రదర్శించాలని అన్నారు. కళాక్షేత్రం నిర్మాణంలో సైతం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆడిటోరియం నిర్మాణంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కాళోజీ విగ్రహం, చిత్ర మాలికలకు ప్రత్యేక స్థానాలను కేటాయించాలని సూచించారు. కాళోజీ కళాక్షేత్రంలో కాళోజీ ఫౌండేషన్, కవి సమ్మేళనాలా నిర్వహణకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మండలి సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, కూడా సీపీఓ అజిత్ రెడ్డి, డీఈఈ రఘునందన్‌రావు, కాళోజీ ఫౌండేషన్ సభ్యులు రామశాస్త్రి, శ్రీనివాస్ రావు,విద్యార్థి, అశోక్, నిర్మాణ బాధ్యులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు
పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా కేటిఆర్ బర్త్ డే సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిర కార్యక్రమంలో గండ్ర దంపతులు పాల్గొన్నారు. అనంతరం 100 పడకల ఆసుపత్రిలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చేతుల మీదగా గర్భిణీలకు, రోగులకు పండ్లు పంపిణి చేసారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సి లర్లు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఐటీ రంగానికి ఐకాన్ మంత్రి కేటీఆర్

రేగొండ : ఐటీ రంగానికి ఐకాన్ మంత్రి కేటీఆర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు తనయుడు సాయి కుమార్ అధ్వర్యంలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద నుండి ఫంక్షనల్ వరకు డప్పు చప్పులతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి కేటీఆర్ ఐటి రంగాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. విదేశాల నుండి నిధులు తీసుకొనస్తూ కొత్త కొత్త ఐటీ కంపెనీలు నెలకొల్పుతున్నారని తెలిపారు. యువత రాజకీయల్లోకి రావడం మంచిదేనని, రాజకీయాల్లో విజయం సాధించాలంటే చాలా కష్టపడాలని అన్నారు. కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజునే నిర్వాకుడు యూత్ నాయకులు సాంబారి సాయికుమార్ జన్మదినం కావడం విశేషమని అన్నారు. సాయికుమార్ కు ఎమ్మెల్యే గండ్ర వెంకటరామరారెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, రేగొండ, గొరికొత్తపల్లి మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మాటికే సంతోష్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగె మహేందర్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు రహీం, సర్పంచులు పాత పెల్లి సంతోష్, అంబాల చందు, చిగురు మామిడి రజిత రాజు, కుసుంబా రంజిత్, పబ్బ శ్రీనివాస్, నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, కానుగంటి శ్రీనివాస్, మాదాడి కరుణాకర్ రెడ్డి, బైకాని సదానందం, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు.

ములుగు డీఎస్పీగా నలువాల రవీందర్ తిరిగి నియామకం

నవతెలంగాణ- ములుగు



ములుగు డీఎస్పీగా నలువాల రవీందర్ తిరిగి నియమిస్తూ డీజీపీ అంజన్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లా ఎస్పి గౌస్‌ఆలరి, ఉన్నత అధికారులకు డీఎస్పి నలువా రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్పీల బదిలీల్లో భాగంగా ములుగు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న నలువాల రవీందర్ బదిలీ కాగా పోలీస్ ఏర్పాటు బోర్డు సిఫారసు మేరకు గత ఆర్డర్‌లోని బదిలీని నిలిపివేస్తూ ఆదివారం డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. పోలిస్ ఏర్పాటు బోర్డు పలు అంశాలను పరిగణలోనికి తీసుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు గా విశ్వసనియా సమాచారం. డీఎస్పీ రవీందర్ విధులలో చూపిన ప్రతిభ, కేసుల పరిష్కారంలో చూపిన చొరవ,మావోయిస్ట్ ప్రాభల్యం ఉన్న జిల్లాల్లో అతనికి ఉన్న అనుభవం, మావోయిస్ట్ ల ఇలాకాలో సైతం శత్రువులను మట్టి కరిపించినందుకు ప్రభుత్వం మెచ్చి ఇచ్చిన ఔక్సెలరీ ప్రామోషన్స్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తిగిరి ఈ అవకాశం ఇచ్చినందుకు జిల్లా ఎస్పి గౌస్ ఆలం, డీజీపీ మహెూదయ అంజనీ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పెరిగిన మెస్ చార్జీలు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్మరణ్, రాజు

నవతెలంగాణ-గణపురం

పెరిగిన మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర మొగుళ్లపల్లి మండలంలో ప్రారంభమై రేగొండ మండలం మీదుగా గణపురం సోమవారం చేరుకుంది. మండల కేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్ కేజీబీవీ బీసీ హాస్టల్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ.33తో మూడు పూటల భోజనం ఎట్లా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. రూ.12తో నాణ్యమైన భోజనం విద్యార్థులకు ఎలా అందుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నేటికి అమలు చేయకపోవడం విడ్డూరమన్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా 15 సంవత్స రాలుగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీని తొలగించి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోదని అన్నారు. కేజీ టు పీజీ అమలు చేయకుండా చేతులెత్తేసిందన్నారు. నూతన గురుకులాలకు పక్కా భవనాలు లేక ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్నూరి రాజు, విజయ్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ములుగు

నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్ర మంలో విన్నవించారు. రైతులు రబీ సీజన్‌లో ధాన్యం ఒక లారీకి 83బస్తాలు రెండో లారీకి 68 బస్తాలు తరుగు పేరుతో ఐకేపీ నిర్వాహకులు కట్ చేసుకున్నారని అన్నారు. ఈ విషయమై గత రోజుల క్రితం గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేయగా డీఎం, అడిషనల్ కలెక్టర్ రెండు దఫాలుగా చర్చించి రైతులకు ఏం న్యాయం చేయలేదని అన్నారు. రైస్ మిల్లర్లు, ఐకేపీ నిర్వాహకులు కుమ్మక్కై జిల్లా వ్యాప్తంగా రైతుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి భవిష్యత్తులో ఐకెపి కేంద్రాలపై రైస్ మిల్లర్ల కటింగ్‌పై నిఘా ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుండు రామస్వామి, సూరినేని సుధాకర్ రావు, మొత్కూరి సదానందం, కన్న నాయక్, నాలి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు అండగా జీఎంఆర్ ట్రస్ట్ : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



యువతకు జి ఎం ఆర్ ట్రస్టు అండగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే,జి ఎం ఆర్ ట్రస్టు చైర్మన్ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు,వరంగల్ జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని అమ్మాగార్డెన్ పంక్షన్ హాల్‌లో మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా జీఎంఆర్ ట్రస్ట్, జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి, ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు జిఎంఆర్ ట్రస్టు అండగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనీ. ఈ శిక్షణ కార్యక్రమానికి రెండువేలకు పైగా అభ్యర్థులు అప్లికేషన్స్ పెట్టుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా మండలంలోని యువతయువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ తరగతులు, అర్హులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడం జరుగుతుందన్నారు. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి తరలివచ్చిన యువకులకు త్వరలోనే ఆయా గ్రామాలకు డ్రైవింగ్ స్కూల్ కారు వచ్చి ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో జిఎంఆర్ఎం ట్రస్టు ద్వారా రైతులకు, మహిళలకు విద్యార్థులకు వివిధ రంగాల వారికి ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతి రావు, జెడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగారావు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధకు తాళలేక

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- కాటారం



అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాటారం మండలం ధన్వాడ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కాటారం ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శంకరయ్య (54) అప్పు చేసి తన కూతురి వివాహం చేశాడు. అప్పులు అధికం కావడంతో కొన్ని రోజులుగా మానసిక వేదనకు గురయ్యాడు. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో సోమవారం మధ్యాహ్నం ఇంటి పక్కన ఉన్న ఎడ్ల గుడిసెలోనీ వాసానికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సం ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతుడి భార్య బోడ నీరజ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.



కన్నాయిగూడెం మండల అభివృద్ధికి కృషి చేయాలి : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

వెనుకబడిన కన్నాయిగూడెం మండల అభివృద్ధికి కృషి చేయాలని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని సోమవారం ఆమె కలిసి విన్నవించారు. నూతనంగా ఏర్పాటు అయిన కన్నాయిగూడెం మండలంలోని పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ లక్ష్మీపురం, ముప్పనపల్లి చింతగూడెం సింగారం పలు గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, పోడు భూములకు పట్టాలు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలోనే నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠిని కన్నాయి గూడెం జెడ్పీటీసీ నామ కరంచంద్‌గాంధీ, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అప్సర్ పాషా, ముప్పనపల్లి సర్పంచ్ మౌనిక సుమన్, సింగారం ఉప సర్పంచ్ గడ్డం నాగేష్, మండల యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్, శాలువాతో సన్మానించారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో కేసీఆర్ విఫలం

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి
కలెక్టర్ కార్యాలయం ఎతుట బీజేపీ ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలైన అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టియ్యలేని రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు జరగలేదన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కట్టిన ఇండ్ల గోడలు పెచ్చులూరి పోయాయని, అర్హులను గుర్తించినప్పటికీ పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. ధనిక రాష్ట్రం అని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం నిరుపేదలకు ఇంకా ఇండ్లు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కెసిఆర్ దారి మళ్లిస్తున్నాడని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మోడీ లక్షలకొద్ది ఇల్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ లో మాత్రం కేవలం ఒకే కుటుంబం రాజభోగాలు అనుభవిస్తోందన్నారు. ఎన్నికల వేళ బూటకపు హామీలతో నాటకాలాడుతుందన్నారు. పేద ప్రజలకు ఇండ్లు కట్టడానికి స్థలం లేదు కానీ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు స్థలం దొరుకుతుందా అని విమర్శించారు. డబుల్ బెడ్ రూంల పేరిట రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దందా చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీని అమలు చేసి అర్హులైన ప్రతీ ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళిగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెపల్లి పాపన్న , చదువు రామచంద్రారెడ్డి , మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిశిధర్ రెడ్డి, ఎరుకల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసని తిరుపతిరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు విష్ణు , చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, టేకుమట్ల మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మొగులపల్లి మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి, రేగొండ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘విశ్వరూప మహాసభకు తరలిరావాలి’

నవతెలంగాణ - కాటారం

హైదరాబాద్ లో వచ్చే నెల ఆగస్టు లో జరగబోయే విశ్వరూప మహాసభకు మాదిగలంతా ఏకమై తరలిరావాలని ఎమ్మార్పిఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ కోరారు. సోమవారం కాటారం మండలం లోని అంకుశపూర్,కొత్తపల్లి గ్రామాల్లో విశ్వరూప సభ సక్సెస్ కోసం ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల ఆత్మగౌరవ సభకై ప్రతి ఇంటి నుండి కదం తొక్కాలని ప్రచారం చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆపేదిలేదని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సభకు వెళ్లడమే లక్ష్యం గా సిద్ధం కావాలన్నారు. ఎంఎస్పీ మండల కన్వీనర్ వస్తాద్, ఎంఎస్పీ కాటారం ఇంచార్జి చంద్రగిరి అశోక్, ఎమ్మార్పిఎస్ మండలం ఉపాధ్యక్షుడు మంతెన సతీష్,అంకుశపూర్, కొత్తపల్లి గ్రామ శాఖల అధ్యక్షులు బొల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం కోసం రూ. 1,11000 విరాళం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో అన్నదానం కోసం దాతలు మంచిర్యాల జిలా వాస్తవ్యులు వేమనపల్లి కోలీ మనోహరాభాయ్ భర్త కోలి గోపాల రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సోమవారం విరాళం అందజేశారు.రూ.1,11000 విరాళంగా ఆలయ ధర్మకర్త శ్యామ్ సుందర్ దేవ్డా ద్వారా అందజేశారు.

ఎస్ వి మార్ట్ సూపర్ మార్కెట్ లో అపరిశుభ్రత

రూ.2000 జరిమానా విధించిన డీపీఓ ఆశాలత

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఎస్ వి మార్ట్ సూపర్ మార్కెట్ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రంగా ఉండడం తో డిపిఓ ఆశాలత సోమవారం 2000 వేల రూపాయలు జరిమానా విధించారు. మండల కేంద్రానికి వచ్చిన డీపీఓ ఆశాలత అటువైపు వెళ్తున్న క్రమంలో ఎస్వి మార్ట్ సూపర్ మార్కెట్ ముందు చెత్త ఉండడం గమనించి అక్కడికి వెళ్లి పరిశీలించారు. షాపు యజమాని పిలిపించి మందలించారు చెత్తను బయట వేయకూడదని ఇంకోసారి ఇలా వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి విజేందర్ కు జరిమానా విధించాలని సూచించారు. దుకాణదారులు తప్పనిసరిగా గ్రామపంచాయతీ నుండి లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ తీసుకొని దుకాణాలకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.వారి వెంట మండల పంచాయతీ అధికారి హరిశ్చంద్ర రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుంది : ఎస్సై అభినవ్

నవతెలంగాణ-గణపురం



ఉద్యోగరీత్యా ఎక్కడ పనిచేసిన గణపురం కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ నిర్వహణలో తమ సహాయ సహకారాలు ఉంటాయని ఎస్ ఐ మ్యాక అభినవ్ అన్నారు. గణపురంలో 14 నెలల పాటు పనిచేసి కాటారం ఎస్ఐగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా అధిక శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు తోటి సిబ్బంది తమకు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు



గండ్ర సత్తన్నను విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కులేదు : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావును విమర్శించే నైతిక హక్కు చిట్యాల జెడ్పిటిసికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక జెడ్పీటీసీ అధికార దాహంతో నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైంది కాదని అన్నారు. ఎవరు అన్యాయాలకు భూ అక్రమాలకు భూదందాలకు పాల్పడుతున్నారో ప్రజలకు తెలుసన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం లో గండ్ర సత్యనారాయణరావును అధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. చింతకుంట రామయ్య పల్లె సర్పంచ్ మధు వంశీ మాట్లాడుతూ జెడ్పిటిసి గొర్ల సాగర్ అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష నాయకుల పట్ల అనుచితంగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించే ముందు తాను ఏ పార్టీలకి వెళ్లి వచ్చాడో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దెబ్బట అనిల్, కాంగ్రెస్ నాయకులు బుర్ర శ్రీనివాస్, దొడ్డి కిష్టయ్య, నల్ల రాజు రెడ్డి రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మదుకు మున్నూరు కాపు సంఘం సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మహనీయుల జన్మ స్థలాల సందర్శనలో భాగంగా లండన్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మ్యూజియాన్ని మధు సందర్శించి తిరిగి మంథనికి చేరుకున్నారు.ఈ నేపథ్యంలో మంథనిలోని చైర్మన్ నివాసంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు భాద్రపు సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల సంపత్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు రామిడి గట్టయ్య,నారాయణ,ఆర్ని సత్యనారాయణ ఉన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని కాళేశ్వరం జెడ్‌పిఎస్ఎస్ 2006-07 10వ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుని అందరూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం నాటి గురువులను సన్మానించారు.

వీఆర్ఏలను క్రమబద్దీకరించడం పట్ల హర్షం

నవతెలంగాణ-మంగపేట



వీఆర్ఏలను ప్రభుత్వం లో క్రమబద్దీకరిస్తు సీఎం కేసీఆర్ సోమవారం జీవో విడుదల చేయడం పట్ల మండల వీఆర్ఏల సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది, ఇంటర్, డిగ్రీ, అంతకంటే ఎక్కువ చదివిన వీఆర్ఏలకు వారసులకు వారి వారి అర్హతలను బట్టి 58 వేల 850 రూపాయల నుండి 72 వేల 850 రూపాయల నెలసరి జీతం ఇచ్చేలాగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమ కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు తమ కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటాయని అన్నారు. రాష్ట్రంలోని 20 వేల 555 మంది వీఆర్ఏలను క్రమబద్దీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాగ బాబు, నాగార్జున, నర్సింహారావు, నర్సింహామూర్తి, రాము, కౌసల్య, సమ్మక్క, గౌషియా, రాణి, వెంకటనర్సమ్మ, శిరీష. పగిడమ్మ రాంబాబు, సంపత్, కార్తీక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం బండారు పల్లి గ్రామానికి చెందిన తిక్క ఓదేలు ఇటీవల మృతి చెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన జెరు పోతుల సొక్కయ్య మరణించగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బండారు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లుట్ల రాజయ్య భార్య ఇటీవలే ప్రమాదంలో గాయ పడగా పరామర్శించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెలభరత్ కుమార్,పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లుట్ల రాజన్న, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కురాకుల రాజుకుమార్, తదితరులు ఉన్నారు.

దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ సమ్మయ్య మృతిచెందాడు. సోమవారం ఆయన పార్థివ దేహానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, బోడ రవి తదితరులు పాల్గొన్నారు.

సునీల్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామం లో గడ్డం వైకుంఠం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీనారాయణ, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

26న అర్చక ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మహదేవపూర్

ఈనెల 26వ తేదీన జనగామలో జరిగే డీఎన్ అర్చకుల సంఘం ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు సిరగండ్ల వెంకటరమణచార్యులు, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు వంగల సత్యనారాయణ ఆచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా 2043 దేవాల యాలు డిడిఎన్ రాష్ట్ర స్థాయిలో ఈ పథకం తీసుకోవచ్చారని తెలిపారు. అర్చకులకు 6000 నుండి పదివేల రూపాయల వేతనం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో వెంకట్రావు పల్లి (సి) లో ఓదెల నర్సమ్మ సోమవారం మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఇటీవల మరణించిన దాసరి ఐలుమల్లమ్మ జూకల్ గ్రామంలో రాజమల్లు కుటుంబాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరపెల్లి మల్లయ్య మాజీ సర్పంచ్ పుల్లూరి సతీష్ నాయకులు పాండ్రాల వీరాస్వామి ఉపసర్పంచ్ జెట్టి కుమార్ పులి రవి, యూత్ టౌన్ అధ్యక్షులు మసు రమేష్, సర్పంచ్ పుట్ట పాక మహేందర్ ఎంపీటీసీ జంబుల తిరుపతి ఉన్నారు.

యువత కోసం అహర్నిశలు శ్రమించే మహానేత కేటీఆర్

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు యువత కోసం అహర్నిషలు శ్రమించే మహా నేత అని జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం కేటీఆర్ జన్మదిన వేడుకలు ములుగు జడ్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఉపాధి కల్పన ధ్యేయంగా ప్రతినిత్యం ఆలోచించే అభివృద్ధి పదార్థ కేటీఆర్ అని కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ కార్యాలయం, ములుగు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జడ్పీ కార్యాలయంలో వివిధ కారణాల రీత్యా సీఎం సహాయ నిధిని ఆశ్రయించిన ములుగు, వెంకటాపూర్ లబ్దిదారులకు వచ్చిన సీఎం సహాయనిధి చెక్కులను 16 మంది



లబ్ధిదారులకు 6లక్షల87వేల రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పిటిసి సకినాల భవాని టిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, వెంకటాపూర్ జెడ్పిటిసి గై రుద్రమదేవి, ఇంచర్ల పిఎసిఎస్ చైర్మన్ రాములు,ఆత్మా చైర్మెన్ లు చక్రపాణి,రమణయ్య,ములుగు పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్న విజయ్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోలిక విజయరామ్ నాయక్, యువజన విభాగం మహేష్, బైకానీ సాగర్, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు మద్దతుగా రోడ్లు ఊడ్చి వినూత్న రీతిలో నిరసన

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 19 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ములుగు జిల్లాలోని మల్లంపల్లి గ్రామంలో కార్మికులతో కలిసి రోడ్లను ఉడ్చి సీతక్క తమ సంఘీభావాన్ని ప్రకటించారు. సోమవారం ములుగు మండలం మల్లం పెల్లి గ్రామంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా గ్రామ పంచాయితీ కార్మికులతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడ్చి ఎమ్మెల్యే సీతక్క వినూత్న నిరసన తెలిపారు. రాష్ట్రంలో సుమారు 50వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణ, వాటర్‌సప్లైట్క, కారోబార్, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ నిర్వహణ తదితర పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలేనని గుర్తుచేశారు.జీవో 60ని వర్తింపజేస్తూ పారిశుద్ధ్య కార్మికులకు 15,600 కారోబార్, బిల్ కలెక్టర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, వీధి దీపాల నిర్వహణ, వాటర్ సప్లై కార్మికులకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ విభాగంలో పనిచేసే సిబ్బందికి 22,750 వేతనం చెల్లించాలని కోరారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ పంచాయితీ కార్మికులను ఆదుకుంటామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, ఫిషర్‌మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోల్కొండ రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి, చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన

మంగపేట : తమ సమస్యల పరిష్కారం కోసం 19 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు చెందిన కార్మికులు సుమారు వంద మందికి పైగా మండల పరిషత్ కార్యాలయంలోన దీక్షా శిబిరం నుండి మండల కేంద్రంలోని ప్రతి షాపు తిరుగుతూ బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ సభ్యుడు కొంరెల్లి మాట్లాడుతూ వారి న్యాయమైన 17 డిమాండ్లు నెరవేర్చే వరకు నిరసన దీక్షలు విరమించేదిలేదని తేల్చి చెప్పారు. మండల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బోడ ఆదినారాయణ, మద్దెల లక్ష్మయ్య, సభ్యులు అశోక్, శ్రీను, మహేష్, రవి, రాజేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యుడు రవి మహారాజ్ గణపురం మండల అధ్యక్షుడు కోకిల అజితంగా డిమాండ్ చేశారు. సోమవారం గణపురం మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 19 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ కమిటీ సంఘీభావం తెలిపింది. జిల్లా ధర్మసమాజ్ గణపురం మండల ప్రధాన కార్యదర్శి కుర్రి స్వామి మహారాజ్, గాంధీనగర్ గ్రామ అధ్యక్షులు ఇంజపెల్లి విక్రమ్ మహారాజ్, పారిశుద్ధ్య మండల అధ్యక్షులు చెప్పాలా వేణు గౌరవ అధ్యక్షులు కనక రాజమౌళి, ఉపాధ్యక్షులు పెనుతల శీను, కోశాధికారి శివశంకర్, కారోబార్ తిరుపతి ,రమేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు

కొనసాగిన జీపి కార్మికుల సమ్మె

మహదేవపూర్ : మహదేవ్‌పూర్ మండలంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 19 వ రోజు సోమవారం కొనసాగింది. కుదురుపల్లి సర్పంచ్ కోట లక్ష్మీ - సమ్మయ్య గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు మద్దతు తెలిపారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. మండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్, ఐదు మండలాల ఇన్‌చార్జి రాజబాబు పాల్గొన్నారు.

ప్రకటన చేసే వరకు సమ్మె ఆగదు

మల్హర్ రావు : గ్రామపంచాయితి కార్మికులు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలమైన ప్రకటన చేసేంత వరకు సమ్మె ఆగదని పంచాయతీ కార్మికుల సంఘము రాష్ట్ర ప్రచార సాదుల శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమ్మె విరమించి విధుల్లో చేరండి రాష్ట్ర ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేస్తారని రాష్ట్ర మంత్రి ఎడవెల్లి దయాకర్ రావు చేసిన ప్రకటన ఎవరు పట్టించుకోరన్నారు. సమ్మెకు సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు రామిడి శ్రీనివాస్, అజ్మత్ అలీ, బాపు,రమేష్ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ -తాడ్వాయి



మణిపూర్ రాష్ట్రంలో కొన్ని రోజుల నుండి జరుగుతున్న మారణ హోమంపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున్ డిమాండ్ చేశారు. సోమవారం కాటాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో 80 రోజులుగా మారణ హోమం జరుగుతుందన్నారు. వందల మంది ఆదివాసి తెగలు, ఇతర ప్రజలు హత్యలకు గురవుతున్నారన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతూ భారతావని సిగ్గుతో తలదించుకునే విధంగా జరుగుతున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంలో విఫలమైందన్నారు. వందలకొద్దీ హత్యలు, మహిళల పై అత్యాచారాలు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం బీజేపీ వైఫల్యానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు ఆరోపించారు. కుకీ గిరిజన తెగకు సంబంధించిన ఒకరిని తల నరికి తడకకు వేలాడదీశారంటే ఆ రాష్ట్రంలో ఎంతటి భయాందోళన వాతావరణం ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శతాబ్దాలుగా గిరిజన తెగలు, ఇతర ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న మణిపూర్ రాష్ట్రంలో మారణ హోమం జరగడానికి బీజేపీ అనుసరించిన మతోన్మాద రాజకీయాలే కారణమని ఆరోపించారు. దేశ రక్షణ కోసం పని చేసిన ఒక సైనికుడి భార్యని తన కళ్ళముందే బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పెందుకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందే పిఆర్సి కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలి

ఎస్టీయు మండల అధ్యక్షులు మంచర్ల టవివీరభద్రం

నవతెలంగాణ - ములుగు



అసెంబ్లీ ఎన్నికలకు ముందే పిఆర్సి కమిటీ వేసి, ఐఆర్ ప్రకటించాలనీ,దీర్ఘకాలిక విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయు మండల అధ్యక్షులు మంచర్ల టవి వీరభద్రం అన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) ఏటూర్ నాగారం మండల అత్యవసర కార్యవర్గ సమావేశం సోమవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల అధ్యక్షులు మంచర్ల టవి వీరభద్రం అధ్యక్షత వహించగాఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్వరాష్ట్రంలో మొదటి పిఆర్సి గడువు గత జూన్ 30 తోనే ముగిసిందని, జూలై 1 నుంచి రెండో పిఆర్సితో పెరిగిన వేతనాలు అమలు చేయాల్సి ఉన్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ ఏర్పాటుచేసి, పిఆర్సి వేతనాలు అమలయ్యేంతవరకు జూలై 1 నుంచి మధ్యంతర భృతి (ఐఆర్)అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాధారణంగా రెండు ఏళ్లకు ఒకసారి జరగాల్సిన బదిలీలు,పదోన్నతులు కూడా పెండింగ్ పడి ఉన్నదని దుయ్యబట్టారు. ఆర్థికపరమైన బకాయిలను విద్యా రంగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలన్నింటినీ అసెంబ్లీ ఎన్నికలకు ముందే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో(ఎస్టియు) నాయకులు, ఉపాధ్యాయులు ఉట్నూరి రాంబాబు, ఎస్పి. నాయుడు, పోతు రాకేష్, సామల సతీష్, కోడూరు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఎంపీపీ

నవతెలంగాణ - కాటారం



కాటారం మండలంలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు జాదరావుపేట గ్రామపంచాయతీ పరిధి తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్‌కు స్థానిక ఎంపీపీ పంతకాని సమ్మయ్య సోమవారం వినతిపత్రం అందజేశారు. కాటారం లోని 501,418 సర్వే నెంబర్లలోని రైతులకు పట్టాల పంపిణీ చేయాలని కోరారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాళీ ఉన్న ఉద్యోగ భర్తీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.. మండలంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీపీ తెలిపారు.



అభివృద్ధి పనులను పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ బొమ్మ పూర్ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంపీడీఓ రవీందర్, సర్పంచ్ శ్రీపతి బాపు, బొమ్మపూర్ సర్పంచ్ ఓటేటి పద్మా అరవింద్ రెడ్డి ఉపాధిహామీ ఏపీఓ రమేశ్, పంచాయతీ కార్యదర్శులు సమ్మయ్య, రాజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్ సోమవారం సచ్ఛ సర్వేక్షణ్ కో-ఆర్డినేటర్ వెంకటేష్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ రాణి బాయ్ రామారావు అధ్యక్షతన మహదేవపూం, పలిమెల మండలాల గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాలను రూపొందించడంలో స్వచ్ఛ సర్వేక్షన్ కీలకమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులకు ప్రతి గ్రామ పంచాయతీ పోటీ పడాలని అన్నారు. ఇండ్లతో పాటు అన్ని కార్యాలయాల్లో మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించటం, తడి, పొడి చెత్త సక్రమ నిర్వహణ జరిగేటట్లు చూడాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యానికి సంబంధించి వాల్ పెయింటింగ్స్ వేయించడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ... ఉపాదిహామి క్రింద పండ్ల తోటలు పెంచుటకు ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారు జాబ్ కార్డు కలిగి ఉండి 5 ఎకరాల్లోపు భూమి కలిగి ఉండాలన్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద దరఖాస్తు చేసుకొవాలన్నారు. పలిమెల ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి, ఎంపీఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రామీణ వైద్యుల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, సహాయ కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ భవనంలో మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కుక్కడపు అశోక్, ప్రధాన కార్యదర్శిగా జంగిడి సమ్మయ్య, కోశాధికారిగా చొప్పరి రాజయ్య, ఉపాధ్యక్షులుగా లింగన్నపేట శ్రీదర్, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా వొన్న తిరుపతిరావు, గౌరవ అధ్యక్షుడుగా సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్వర్లు తోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యుడు దేవి భూమయ్య, జిల్లా ఇసి మెంబర్ లింగన్నపేట శ్రీనాత్, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన కూర తిరుపతికి మంజూరైన రూ.44,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య,బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీష్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు, వార్డు సభ్యులు పులిగంటీ సడవలి, గడ్డం సంపత్, నాయకులు మిరియాల పద్దు రావు, కూర సత్తయ్య పోట్ల రాజయ్య, ఐలి సతీష్, దుగ్గిరాల మహేందర్ రావు, పులిగంటి మల్లయ్య, పులిగాంటి రవి, నంపెల్లి మల్లయ్య, పాల్గొన్నారు.



కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం బదిలీపై వెళ్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి దంపతులు సందర్శించారు. వారిని ముందుగా రాజగోపురం నుండి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రామ్ రెడ్డి శ్యామ్ సుందర్ దేవ్డా ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ కిరణ్‌కుమార్ కాళేశ్వరం ఎస్ ఐ లక్ష్మన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



పీరీలను దర్శించుకున్న శ్రీను బాబు

నవతెలంగాణ- కాటారం

ముస్లిం పెద్దలు నిర్వహిస్తున్న పీరీల పండుగ సందర్భంగా సోమవారం దుద్దిల్ల శ్రీపాదరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు పీరీలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హిందూ ముస్లింలు అందరూ కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవాలని అన్నారు. శ్రీను బాబు వెంట కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చీర్ల తిరుపతిరెడ్డి, సర్పంచులు తెప్పల దేవేందర్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన భవన నిర్మాణరంగ కార్మికులు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ఏసీపీగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన డేవిడ్ రాజ్ ను భవననిర్మాణరంగాల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత బస్కె ధశరథం ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గిన్నరపు మహేందర్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు రవి,కాజీపేట మండల నాయకులు మరబోయిన రాములు, బస్కే భద్రయ్య, బస్కె రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

మంగళవారం 25 జూలై 2023

ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున కాంగ్రెస్ శ్రేణులు టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ పిలుపునిచ్చారు. సోమవారం 15వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో గొర్రెకుంటలో జరిగిన సమావేశానికి హాజరైన ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ విజయంలో యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీలది పాత్ర ముఖ్యమైనదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమలు ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ల్యాదల్ల సంపత్, మేదరబోయిన వెంకటేష్, జెల్ల రాజు, బిల్లా రాజేష్, జన్ను లెనిన్, ఏకుల రాజు, అభిషేక్, బబ్లు, సంతోష్, హరీష్, భాస్కర్, సురేష్ పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నవతెలంగాణ-శాయంపేట

మొక్కలతోనే పర్యావరణం పరిరక్షించబడుతుందని సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్అన్నారు. మండలంలోని మైలారంలో సోమవారం హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ శాతం తగ్గిపోతుండడంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి లక్షలాది మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. గ్రామ నర్సరీలో 12 వేల మొక్కలను పెంచామని, హరితహారం లో భాగంగా ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన తైవాన్ జామ, ఉసిరి, అల్లనేరేడు, నిమ్మ, గులాబీ, మాంధార మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఉపసర్పంచ్ అర్జల సునీత సాంబ రెడ్డి, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, అశోక్, సుమన్, ప్రకాష్, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీలో అక్రమ నియామకాలు



నవతెలంగాణ-వరంగల్

డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ విభాగంలో నూతనంగా భర్తీ చేసిన పోస్టుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని కొంతమంది అభ్యర్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగు లు, వయో వృద్ధులు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిస్టిక్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమె న్ విభాగంలో నూతనంగా భర్తీ చేసిన సిబ్బంది ఎంపిక విధానంలో పలు అక్రమా లు చోటు చేసుకున్నాయని, ఈ నోటిఫికేషన్ రద్దుచేసి తిరిగి కొత్త నోటిఫికేషన్ వేసి సక్రమరీతిలో నియామకాలుచేపట్టాలని, నిరుద్యోగులైన తమకు న్యాయంచేయాలంటున్నారు. మొత్తం ఖాళీగా ఉన్న నాలుగు పోస్టులో జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్, జెండర్ స్పెషలిస్ట్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ, ఎంటీఎస్ పోస్టులలో ఇందులో అర్హత లేని వారికిని ఎంపిక చేశారని విమర్శలు వెల్లుతాయి. ఆయా పోస్టులకు అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలనలు చేయకుండా అధికారులు తమకు తెలిసిన వారికే ప్రాధాన్యతను ఇచ్చి అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం చేశారని అవేదన వ్యక్తంచేశారు. వాస్తవానికి అకాడమిక్ అర్హత, పూర్వ అనుభవం తదితర అంశాలలో ఎక్కువ మార్కులు వచ్చిన వారికి వ్యక్తిగత ఇంటర్వ్యూలలో తక్కువ మార్కులు వేసి అనర్హులుగా చూపించారని, అభ్యర్థులలో అదేశాఖకు పని చేసిన సిబ్బంది బంధువులకు ఆ పోస్టులను కట్టబెట్టారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు అకాడమిక్ స్కోర్ అనుభవం తక్కువగా ఉన్నప్పటికి, ఇంటర్వ్యూలో ఎక్కువ మార్కులు వేసి వారిని ఎంపిక చేశారని వాదనలు వినిపిస్తున్నాయి. అభ్యర్థులు వారు పనిచేసిన సంస్థల్లో నిజంగానే పనిచేశారో లేదో ముందస్తుగా తెలుసు కోకుండానే ఎలాంటి విచారణచేయకుండా అనర్హులను ఎంపిక చేశారని, అర్హత కలిగిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, వెంటనే నోటిఫికేషన్ రద్దుచేసి తిరిగి సక్రమ రీతిలో నియమకాలు చేపట్టాలని అర్హులైన అభ్యర్థులు న్యాయం జరగాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్యాయం జరిగిందంటున్న అభ్యర్థినులు

నోటికేషన్ రద్దు చేయాలంటున్న బాధితులు

ఎంపికలో అక్రమాలు జరిగాయి : బొజ్జ కల్పన, అభ్యర్థిని



ఇటీవల చేపట్టిన డిస్టిక్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ విభాగంలో పోస్టులకు ఎంపిక చేయడంలో అక్రమాలు జరిగాయని అందువల్ల అర్హత కలిగిన వారికి అన్యాయం జరుగుతుంది. అకాడమిక్ ,పూర్వ అనుభవంలో, ఇంటర్వ్యూలో మంచి మెరిట్ సాధించినప్పటికీ తమకు సంబంధించిన వారికి నియమించడం కోసం ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేసి అనర్హులను ఎంపిక చేశారు. అందువల్ల తమకు అన్యాయం జరిగింది. అర్హత గల వారికి ఎంపిక చేసి న్యాయం చేయాలి.

నూతన నోటిఫికేషన్ వేయాలి : ఉషారాణి, అభ్యర్థిని



మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవద్దులు జిల్లా సంక్షేమ శాఖలో నాలుగు పోస్టులు ను అక్రమంగా ఎంపిక చేశారు. వెంటనే ఆ నోటిఫికేషన్ ను రద్దుచేసి నూతన నోటిఫికేషన్ వేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలి.

విభాగంలో పనిచేసే వారి బంధువుల ఎంపిక : శిరీష, అభ్యర్థిని



జిల్లా సంక్షేమ శాఖ విభాగంలో పని చేసే సిబ్బంది బంధువులకు డిస్టిక్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ఆఫ్ ఉమెన్ విభాగంలో పోస్టులను అక్రమంగా కట్టబెట్టారని, అందు వల్ల అర్హత గల అభ్యర్థులకు అన్యాయం జరిగింది.వెంటనే ఇప్పటికే ఎంపికైన వారిని పట్ల విచారణ చేసి అర్హత గల అభ్యర్థులైన తమకు పోస్ట్ ను ఇవ్వాలి.

నంబర్ ప్లేట్ టాంపరింగ్ వాహనాలు సీజ్

నవతెలంగాణ-మట్టెవాడ

ఉద్దేశ పూర్వకంగా వాహనాల నంబర్ ప్లేట్లను టాంపరింగ్ చేసిన వ్యక్తుల పై వరంగల్ ట్రాఫిక్ పోలీసులు కొరడ ఝులిపించారు. వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్లో సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ రానాదీరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఉద్దేశపూర్వకంగా వాహనాల నెంబర్‌ప్లేట్లను ట్యాం పరింగ్ చేయడంతో పాటు తొలగించిన వాహనాదారులను పట్టుకొని పెనాల్టీలు విధించడంతోపాటు సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినారు. పెండింగ్ చాలాన్లు పేరుకుపోయిన వాహనాలను సీజ్ చేశారు. పేరుకుపోయిన ట్రాఫిక్ ఛలాన్లు వసూలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులపై ఒత్తిడి తెచ్చేలా ప్రజాప్రతినిధుల పేర్లు చెబుతూ దౌర్జన్యం చేయాలనిచూడడం మంచిది కాదని వాహనదారుల శ్రేయస్సు కోసమే ట్రాఫిక్ నిబంధనలు ఉన్నాయని ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం ట్రాఫిక్ పోలీసులు బాధ్యత అన్నారు.

దళితబంధు-2 దరఖాస్తులకు ప్రత్యేక కౌంటర్

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

దళిత బంధు-2 పథకానికి చెందిన దరఖాస్తులు సమర్పించడానికి బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడు తూ హన్మకొండ కలెక్టర్ ఆదేశం మేరకు బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకసెల్ (కౌంటర్) ఏర్పాటు చేయడం జరిగిందని, బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లకు చెందిన ఎస్సీ కమ్యూనిటీకి చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ, దళిత బంధు-2 పథకాన్ని పొందడానికిదరఖాస్తు చేసుకోవడానికి, సంబంధిత దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, కులం, ఆదాయం తదితర సర్టిఫికేట్‌లను జత చేయాల్సి ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.

పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



గ్రామాల్లోని రైతులు పండ్లతోటల సాగును పెంచేందుకు ప్రభుత్వం పెట్టుబడులు, సంరక్షణ ఖర్చులను అందిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఏవో నాగరాజు అన్నారు. మండలంలోని అలంఖానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి అధ్యక్షతన రైతులకు పళ్ళతోటల సాగుపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఒకేరకమైన పంటలను సాగుచేస్తూ దిగుబడులురాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించి ప్రత్యామ్నాయ పంటలతో పాటు పండ్లతోటలకు ప్రాధాన్యమిస్తూ సాగు విస్తీర్ణం పెంచాలని ఆశిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రోత్సహకం రైతులకు అందజేయ బడుచున్నదన్నారు. పండ్ల తోటలు మామిడి, నిమ్మ, బత్తాయి సీతాఫలం, జామ, డ్రాగన్ ఫ్రూట్, సపోటా, ఆయిల్ పామ్, ఆపిల్ బెర్, దానిమ్మ, మునగ వంటి పంటలను పథకంలో చేర్చారన్నారు. ఐదెకరాల్లోపు రైతులు అర్హులని, ఉపాధి హామి జాబ్ కార్డ్ తప్పని సరని, నీటి సౌకర్యం కలిగి వుండాలన్నారు. ఒక రైతుకు ఐదు ఏకరాల వరకు పథకం వర్తిస్తుందన్నరు. రైతులు తమ భూమి పట్టాదార్ పాస్ పుస్తకం, ఉపాధి హామీ జాబ్ కార్డ్, ఆధార్ కార్డ్ కాఫీలను ఈనెల 31లోపు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేయాలన్నారు. ఈ పథకం ద్వారా మొక్కలను రైతులు ప్రభుత్వ నర్సరీలు, గుర్తింపుపొందిన ప్రైవేట్ నర్సరిలు ద్వారా పంపిణీ చేయడంతో పాటు మొక్కలు నాటినందుకుప్రతినెల సంరక్షణ ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. మొక్కలకు ఎరువులకోసం ప్రత్యేక మూడేళ్ల వరకు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ మాసాని వెంకటేశ్వర్లు, ఏఈఓ వివేకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్ నందు ఆన్లైన్ అడ్మిషన్లు ప్రక్రియ ముగిసినందున మిగిలిన సీట్లకు తక్షణ ప్రవేశాలు జరుపనున్నట్లు ప్రధాన ఆచార్యులు డాక్టర్ బైరీ ప్రభాకర్ తెలిపారు. వరంగల్ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్ 12 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 47 సీట్లు మిగిలి ఉన్నట్లు వాటిలో చేరదలచిన వారు ఈనెల 25 నుండి 27లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్ రిజర్వేషన్ ప్రకారంగా 28 జులై 2023 నాడు సీట్లు కేటాయించడం జరుగుతుందని, సీట్ల కొరకు అప్లై చేసుకునే వారు ఒరిజనల్ సర్టిఫికెట్లతో 28 జులై 2023న ఉదయం 9 గంటలకు కళాశాలలకు హాజరై అడ్మిషన్ పొందాలన్నారు. పాలీసెట్ పరీక్ష ఉత్తీర్ణులైన వారు లేకుంటే పదవ తరగ తి మార్కుల ప్రకారం సీట్లు కేటాయించడం జరుగుతుందని, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో అనేక ఉపాధి అవకాశాలు కలవని, బీ టెక్ ఇంజనీ రింగ్ లో ద్వితీయ సంవత్సరంలో చేరవచ్చని తెలిపారు.అడ్మిషన్ పొందేవారు ఏ డాదికి రూ.5 వేలు చెల్లించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన ఆచార్యులు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి యమున



నవతెలంగాణ-గూడూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున సూచించారు. దామరవంచ సబ్ సెంటర్‌ను సోమవారం పరిశీలించారు. సబ్ సెంటర్ పరిధిలో జరుగుతున్న మిషన్ ఇంద్రధనస్సు సర్వే పై ఆరాతీశారు. సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సబ్ సెంటర్‌లోని పలు రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బంది పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు కనుక క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్ఈఓ లోక్య నాయక్, ఏఎన్ఎం రమ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పగిడిపల్లిలో హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉగ్గంపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఎంఎల్హెచ్‌పీ సుమలత, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారుగా 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలు చుట్టు నీటి నిలువ లేకుండా అపరిశుభ్రం లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నర్సు బాయ్, వనిత, అంగన్వాడి టీచర్ శ్రీమతి, ఆశాలు కల్పనా, ఉపేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

హమాలీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ ఏసీఎల్‌కు ఐఎఫ్టీయూ వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్(ఏసీఎల్) వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పర్వత కోటేష్ మాట్లాడుతూ హమాలీలకు సంక్షేమ బోర్డు లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, 55 సంవత్సరాల వయసు దాటిన హమాలీలకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇల్లు లేని హమాలీలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ అండ్ మిల్ ఫెడరేషన్ నాయకులు సురేష్, లింగన్న, రామ్మూర్తి, మారగాని ఉప్పలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రభుత్వం తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌తో రానున్న రోజుల్లో మధ్యతరగతి పేద ఆర్యవైశ్యుల కోసం విద్య వైద్యం ఉపాధి లక్ష్యంతో పని చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్య వైశ్యులు పదవులు విడనాడి, ఆర్యవైశ్య కార్పొరేషన్ లక్ష్యంతో పని చేసి ప్రభుత్వం తక్షణమే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు సాధన ప్రక్రియ జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసేంత వరకు, ప్రతి ఆర్యవైశ్యులు బాధ్యతతో పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తున్న వైశ్య నాయకులు కార్పొరేషన్ ఏర్పాటులో సీఎం కేసీఆర్‌ను ఆర్యవైశ్య కార్పొరేషన్ నిధులు ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో తమ పదవులకు రాజీనామా చేసి, ఉద్యమ పోరాటంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లంమోహన్ రావు, మాశెట్టి ఉపేందర్, బి.సోమయ్య, బి.సోమేశ్వరరావు, ఇమ్మడి నాగేశ్వరరావు,కే.వేణు, సిహెచ్.విక్రమ్, సిహెచ్.సంతోష్, మాశెట్టి వెంకన్న, వంగపల్లి సీతారాములు, నారాయణ పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట ఎస్సై గండ్రాతి సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నర్సింహులపేట శ్రీవెంకటేశ్వర ఆలయ చైర్మన్ బొల్లం రమేష్ బాబు, రామ్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్, మదర్, శివ, బండ వెంకన్న, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎస్సైను శాలువాతో సత్కరించారు.

19వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-గూడూరు

గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె సోమవారం నాటికి 19 రోజులకు చేరింది. వర్షం సైతం లెక్కచేయకుండా కార్మికులు రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే జీపీ కార్మికుల శ్రమను గుర్తించి ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల బాధ్యులు వెంకన్న, మూపీనుద్దీన్, సత్యనారాయణ, ఉప్పలయ్యలు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-గూడూరు

ముస్లిం మైనార్టీ వర్గాలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించిన సందర్భంగా గూడూరు మండల మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖాసిం, రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాష. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె మున్నా, జావేద్, వహీద్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

పేద ముస్లింలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వంపని చేస్తుందని, సీఎం కేసీఆర్ వారి అభ్యున్నతి కోసం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం పథకాన్ని ప్రారంభించారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. పేదముస్లీం వర్గాలకు చెందిన వారికి రూ.1 లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మైనార్టీ ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మహబూబాబాద్‌లో ఎమ్మార్వో కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి మహబూబాబాద్ జిల్లా మైనార్టీ ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, జెడ్పి చైర్పర్సన్ అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గోగుల రాజు, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, శివ, ఖలీల్, బండి వెంకన్న పాల్గొన్నారు.

టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన టీచింగ్ పోస్టులను భర్తీ చేయుటకు జిల్లాలో మహబూబాబాద్ (బాలురు) జనరల్ పి.జి.టి ఇంగ్లీష్ పోస్టుకు డోర్నకల్ పాఠశాల బాలికల పాఠశాలల పి.జి.టి ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్ రెండు పోస్టులకుగాను స్త్రీలు మాత్రమే అర్హులుగా ఇంగ్లీష్‌తో పి.జి.పూర్తి చేసి బి.ఈ.డి ఉత్తీర్ణత, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో పాటు బీఈడీ పూర్తి చేయవలెనని, అన్ని పోస్టులకు మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 25 నుండి 28 వరకు స్వీకరిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బీ. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నివాసులై ఉండవలెను. అర్హత కలిగిన అభ్యర్థులకు డెమో టీఎంఆర్ఈఐఎస్ సొసైటీ, హైదరాబాద్ నందు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు విద్యార్హత నకలు కాపీలను పైన తెలిపిన తేదీలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కలెక్టరేట్లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం ఎఫ్-17 మొదటి అంతస్తు నందు సమర్పించాలని, మరిన్ని వివరాలకు 7396691373, 9885983942 నెంబర్లలో సంప్రదించగలరని తెలిపారు.

యువతకు ఆదర్శం కేటీఆర్ : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

విదేశాలలో ఉన్నత ఉద్యోగాలనువదిలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేసిన మంత్రి కేటీఆర్ యువతకు ఆదర్శంగా నిలిచారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా మానుకోటలో సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మంత్రి సత్యవతి రాథోడ్ యువతకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. తెలంగాణలో యువతకు కంప్యూటర్ యుగంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత ఉద్యోగాలు కల్పిస్తున్న మంత్రి ఆదర్శంగా నిలిచారన్నారు. యువత కేటీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, పట్టణ వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టె పంపిణీ...

మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మహబూబాబాద్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గోగుల రాజు, మార్నేని రఘు, రఫిక్, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, అంబాల శివ తదితరులు పాల్గొన్నారు.



మానుకోటలో కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలు...

కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్నేని రఘు, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, యాళ్ల మురళీధర్ రెడ్డి, గోగుల రాజు, కర్పూరపు గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ







నవతెలంగాణ-తొర్రూరు

జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక హై స్కూల్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీపు జాతను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పేరుకు పోతున్నాయని, సమస్యలు పరిష్కరించడంలో ఇక్కడ ఉన్న అధికారులు నిమ్మకునిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు పట్ల మధు మాట్లాడుతూ మనఊరు-మనబడి పథకం కాంట్రాక్టర్ల పాలైందన్నారు.మొదటి విడుతలో పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదని, పూర్తి ఐన పనులు కూడా నాసిరకంగా చేసి చేతులు దులుపు కున్నారన్నారు. జిల్లాలో చాలా గురుకులాలు నిర్మించినా వాటికి సొంత భవనాలు లేవన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించే దిశగా పోరాటం చేయడమే ఈ జీపు జాత లక్ష్యం అని అన్నారు. విద్యార్థులు అందరూ అపూర్వ స్వాగతలు పలికి, మా యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

సీపీఎం సంఘీభావం...

స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ప్రారంభమైన జీపు జాత బస్టాండ్, అన్నారం రోడ్డు, కూరగాయల మార్కెట్ మీదుగా గాంధీ పార్కు చేరుకుంది. ఇక్కడ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్, జములు శ్రీనివాస్‌లు జీబు జాతకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు, సహాయ కార్యదర్శి జ్యోతి, జిల్లా నాయకులు రజిత, అమీర్, జశ్వంత్, అనిల్, అఖిల్, ప్రవీణ్, యాకన్న, మహేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలు మాకు వద్దు : సాయి కుమార్

గార్ల : విద్యారంగ సమస్యలు పరిష్కారించని ప్రభుత్వం మాకొద్దు అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేళోత్ సాయి కుమార్ అన్నారు. విద్యారంగ సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీపు యాత్ర మొదటి రోజు డోర్నకల్ నుండి ప్రారంభమై సోమవారం గార్లకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో మండల ఇంఛార్జి గుగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో యాత్ర రథసారథి సాయి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డోర్నకల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో అక్కడున్న ప్రజాప్రతినిధులు విఫలమయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌లు విడుదల చేయకుండా విద్యార్థులను ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్న విద్యార్థులకు యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, అందించకుండా విద్యాలక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల కేంద్రంలో గిరిజన బాలుర వసతి గృహాన్ని జూనియర్ కళాశాలకు అనుబంధంగా పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రకు ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగాం లోకేష్, గిరిజన సంఘం మండల కార్యదర్శి హరి నాయక్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ యాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, జిల్లానాయకులు రాజేష్, హన్సిక, సంగీత, దియ, యశ్వంత్, హరిచందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన ఆర్పీలు



నవతెలంగాణ-జనగామ

మెప్మా ఆర్పిలకు కనీస వేతనం నెలకి రూ. 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్ రాపర్తి రాజు, నాయకులు జోగు ప్రకాష్ సమక్షంలో మెప్మా ఆర్పీలు సిఐటియులో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్పీల సమావేశానికి మెప్మా ఆర్పీల యూనియన్ అధ్యక్షురాలు బోట్ల ప్రశాంతి అధ్యక్షత వహించగా రాపర్తి రాజు మాట్లాడుతూ మున్సిపల్ పట్టణాలలో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకందేలా కృషి చేసే ఆర్పీలు మాత్రం చాలీచాలని నెలకు 4 వేల వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను ఏలా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి మెప్మా ఆర్పిల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. వారాంతపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. ప్రమాదబీమా రూ.10లక్షలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్పీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆర్పీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సిఐటియులో చేరిన వారిలో మెప్మా ఆర్పీల యూనియన్ నాయకులు ఏ.వాసవి, డి.రేవతి, బి.వసంత, ఎం.రాజలక్ష్మి, డి.జ్యోతి, కె.శాంత, ఏం.సమత, ఎం.నర్మద సమీనాబేగం, డి.సుమలత, సంధ్య, కే.సరిత, ఆర్‌కె.పుష్ప, ఎం.బాలఇన్నర, బి.రేణుక, మంజుల, జి.రేణుక ఉన్నారు.


జెడ్పీటీసీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఐటీ రంగానికి ఎంతో వన్నెతెచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బీరవెల్లి యాదగిరి రెడ్డి, చీకటి ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, వైస్ చైర్మన్ బోజ్యా నాయక్, రైతు సమన్వయ సమిత మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లు లింగమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదిరెడ్డి, నాయకులు కారుపోతుల సుమన్ గౌడ్, బండారి శ్రీనివాస్‌రెడ్డి, షరీఫ్, మునిగంటి కుమార్ దండంపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ పండ్ల పంపిణీ...



కేటీఆర్ జన్మదిన వేడుకల పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు జిలకర యాలాద్రి, సీనియర్ నాయకుడు దాసరి ప్రకాష్ సోమవారం పండ్లను పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో తారకరామారావు ముఖ్యమంత్రిగా కాబోతాడని అన్నారు.

ఇప్పటికి కేసీఆర్ ఆధ్వర్యంలో సమంద జాతులకు సకల సౌకర్యాలు కల్పించిన ఘనత కేవలం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. రానున్న రోజుల్లో కేటీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆయన పుట్టినరోజు వేడుక జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, నాయకులు కనకం మహేందర్, దాసరి ప్రకాష్, గంజి శ్రీనివాస్, కొప్పు శ్రీనివాస్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ బుగులు వెంకన్న సన్నిధిలో...

మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలోనే రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే సాష్టాంగ నమస్కారం చేసి, జెడ్పీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ఏ శాఖ ఇచ్చినా, సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్ళే సత్తా కల్గిన నాయకుడు కేటీఆర్ అని ఎమ్మెల్యే రాజయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపిపి బొమ్మిశెట్టి సరితాబాలరాజు, కందుల రేఖ గట్టయ్య, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, దయాకర్, గుర్రం రాజు, ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నేడు సీపీఎం, సీపీఐ నిరసన



నవతెలంగాణ-మహబూబాబాద్

మణిపూర్ ఘటనకు, కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న నేడు మానుకోటలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో వరుస ఘటనలు పునరావృతం కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరారు.మణిపూర్‌లో మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈ నెల 25 మానుకోటలో తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం, సీపీఐ నాయకులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, బానోతు సీతారాం, సమ్మెట రాజమౌళి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్

నవతెలంగాణ- నరసింహులపేట



మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన డప్పుకాటి రాములు ఇటీవల మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్య క్షులు మెరుగు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష సహాయానికి జాబితా సిద్ధం

ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

కులవృత్తులనే నమ్ముకొని ఆర్థికంగా వెనుకబాటుకు గురవుతున్న వెనుకబడిన వర్గాల (బిసి) కులవత్తిదారులకు చేయూతని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల సాయం లబ్ధిదారుల ఎంపికకు కసరత్తులు పూర్తిచేసి తుది జాబితాను సిద్ధం చేశారు. డివిజన్ వ్యాప్తంగా 4445 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో 190 మందిని రిజెక్ట్ చేసి మిగతా వారిని అర్హులుగా గుర్తించి జాబితాను సిద్ధం చేశారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 20తో గడువు ముగిసింది. డివిజన్లోని రెండు మున్సిపాలిటీలు, ఏడు మండలాల పరిధిలోని తొర్రూరు మండలంలో 823 మంది దరఖాస్తు చేసుకోగా 111 పెండింగ్లో ఉన్నాయి.తొర్రూరు మున్సిపాలిటీలో 231 మంది,పెద్దవంగర మండలంలో 511 మంది, నెల్లికుదురు మండలంలో 1088 మంది, నర్సింహులపేట మండలంలో 504 మంది, మరిపెడ మున్సిపాలిటీలో 198, మరిపెడ మండలంలో 506, దంతాలపల్లి మండలంలో 413, చిన్న గూడూరు మండలంలో 171 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు సమయం తక్కువగా ఉండడంతో అప్పట్లో మండల తహసిల్దార్ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు సకాలంలో జారీ కాకపోవడంతో కొంతమంది దరఖాస్తు చేసుకోలేకపోయారు. గ్రామ, మండల స్థాయిలలో దరఖాస్తులను పరిశీలించిన పిదప మునిసిపల్, మండల స్థాయి అధికారులు జాబితాను జిల్లా అధికారులకు నివేదించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 4045 మంది అర్హత సాధించగా, 190 మంది దరఖాస్తులను రిజెక్ట్ చేశారు. 152 దరఖాస్తులను పెండింగ్లో ఉంచారు. అర్హత పొందిన వారి జాబితాకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల సమక్షంలో లక్ష రూపాయల సాయం అందించనున్నారు. ఇదిలా ఉండగా అత్యధికంగా 1088 మంది లబ్ధిదారులు నెల్లికుదురు మండలం నుండి దరఖాస్తు చేసుకొని డివిజన్లో ప్రథమ స్థానంలో ఉండగా 171 మంది దరఖాస్తు చేసుకొని చిన్న గూడూరు మండలం చివరి స్థానంలో ఉంది.

టీబీ మలేరియా పట్ల అవగాహన కలిగి ఉండాలి

డాక్టర్ హరీష్ రాజ్



నవతెలంగాణ-మహబూబాబాద్

కీటక జనత వ్యాధులు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలపై ఆరోగ్య కార్యకర్తలో అవగాహన కలిగి ఉండాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హరీష్ అన్నారు.శిక్షణ తరగతులు రెండవ రోజు సోమవారం మానుకోట ఐఎంఏ హాల్‌లో జరిగాయి. ఈ సందర్భంగా హరీష్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా టీబీ నిర్ధారణ, పరీక్షలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, రక్తపూతల సేకరణ నిర్ధారణ గురించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. టీబీ ఒక బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందని టీబి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. క్షయ వ్యాధి రోగి దగ్గినప్పుడు గాలి ద్వారా వస్తుందని, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు మీ నోరు ముక్కుకి ఒక గుడ్డను అడ్డుగా పెట్టుకోండి, తరచుగా దగ్గుతున్నట్లయితే ఒక మాస్కును ఉపయోగించాలని తెలిపారు. టీబీ నుండి రక్షించుకోవాలంటే ప్రోటీన్లతో కూడిన పోషకాహారం తీసుకుంటూ ఉండాలి బల వర్ధక ఆహారం తీసుకోవడం ద్వారా బరువు పెరుగుతుంది. మందుల వల్ల వచ్చే దుష్ప్రభావాలు కూడా ఉండవు ఆరోగ్యంగా జీవించగలుగుతారన్నారు. ప్రభుత్వం టీబీ చికిత్స తీసుకునే వారికి పోషకాహార నిమిత్తం ప్రతినెల 500 రూపాయలు ఆరు నెలల కాలం ఇవ్వడానికి డి.బి.టి అనే పథకం కూడా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళీధర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి,ఐసి డిప్యూటీ డెమో కెవి రాజు, డిపిఎమ్ఓ రవీంద్రావు, డిపిఎంఓ రుక్ముద్దీన్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్స్ టీ.శ్రీధర్, జవహర్, శరత్‌బాబు, ఏం.శ్రీధర్, డిపిసి నీలిమ శ్వేత, డిపిపిఎం అశోక్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-జనగామ

మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు జనగామ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈశిబిరంలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు.రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రారంభించారు. యువత 110 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎక్క డా లేని విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.సీఎంకేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్నట్లు తెలిపారు.కేటీఆర్ బిఆర్ఎస్ శ్రేణులకు ఆదర్శనీయుడన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రం కేటీఆర్ నాయకత్వంలో ముందుకు పోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.సిద్ధిలింగం, ఎంపీపీ మేకల కలింగరాజు, బిఆర్ఎస్ నాయకులు, జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఎంపీపీలు సర్పంచు లు మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సై వీరభద్రరావుకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఇమ్మిడి వీరభద్రరావును పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్‌సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొల్లూరి నాగరాజు, గౌరవ అధ్యక్షులు బోనాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం రంజిత్, లీగల్ అడ్వైజర్ గొల్లపల్లి అశోక్‌కుమార్, ముఖ్య సలహాదారుల చిదురాల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు నాగుల రాజు, భూక్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నల్లబెల్లి



అహర్నిశలు ప్రజలబాగోగులు చూస్తూ నియోజకవర్గాన్ని అనేక విధాలుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ అన్నారు. మండలంలోని మూడు చెక్కలపల్లి నుండి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని భూక్య గోపి, తేజవత్ దేశ్య, లక్ష్మణ్, భాస్కర్, ఎల్లయ్య, నరసింహ, రమేష్, ఇతర కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలో జరుగుతున్న అభివద్ధి పనులను చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మూడుచెక్కలపల్లి సర్పంచ్ ఫుల్ సింగ్, ఎంపీటీసీ దేవ నాయక్ అన్నారు.

సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ సందర్శించి పాఠశాలలోని వసతులను పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మధ్యాహ్నం మెరుగైనభోజనం అందించాలన్నారు. అలాగే వర్షాల కారణంగా పాత బిల్డింగులు పెచ్చులు ఊడే అవకాశాలున్నందున అధికారులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకొని పాత బిల్డింగ్‌లకు మరమత్తులు చేయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చాలావరకు విద్యార్థులకు టాయిలెట్స్ వసతులు సరిగా లేక విద్యార్థులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు వెంటనే పాఠశాలలను మెరుగుపరిచి మెరుగైన విద్యను అందించాలని అన్నారు.

అనాథ పిల్లలకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ



అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, మాజీ సిడబ్ల్యుసి చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ బాలసముద్రంలోని ఆనంద నిలయం బాలికల అనాథ పిల్లల హాస్టల్ విద్యార్థులకు, లాంగ్ నోట్‌బుక్స్, ఉచితముగా డాక్టర్ అనితారెడ్డి పిల్లలకు అందచేశారు. ఈసందర్భంగా డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ పేదరికం పిల్లల చదువుకు ఆటంకము కారాదని ఏ ఇబ్బంది కలుగకుండా పుస్తకాలు ఏర్పాటు చేసామని పిల్లలు వినియోగించుకోవాలని చక్కగా చదువుకొని వద్ధి లోకి రావాలని కోరారు. ప్రతి విద్యార్థి ఒకలక్ష్యం పెట్టుకొని కష్టపడి చదువుకోవాలని, చదువుని ఎప్పుడు నిర్లక్ష్యము చేయకూడదని, విద్యతోనే అభివద్ధి సాధ్యం అని, చదువుతోపాటు మంచి నడవడికతో ఎదగాలని డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు తెలియచేశారు.వీరికి ఏ అవసరమున్న తోచినమేర సహాయసహకారాలు అందించ డానికి తాను ఎప్పుడు సిద్ధ మేననిన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ నిర్వహకురాలు సుజాత, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీలో సమగ్రమైన విచారణ చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా శిశు సంక్షేమశాఖలో జరిగిన ఉద్యోగాల భర్తీలో సమగ్రమైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్‌కి వినతిపత్రం అందిసిన అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యారప్రశాంత్ మాట్లాడుతూ కొత్త మిషన్ శక్తి పథకం కింద నియమించి నటువంటి నాలుగు పోస్టుల భర్తీలో సరైన పద్ధతిలో నియమకాలు జరగలేదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. చదువుతో సంబంధం లేకుండా వారి ఇష్టానుసారంగా పోస్టులను భర్తీ చేశారన్నారు. శిశు సంక్షేమ శాఖ ఉద్యోగ నియామకా లపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించి అర్హులకు న్యాయంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్కప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భూక్య వినోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట ఎస్సైకి శుభాకాంక్షలు వెల్లువ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి.దేవేందర్‌ను సోమవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంఅందించి శాలువాతో సత్కరించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అబ్బు ప్రకాష్ రెడ్డి, సర్పంచులు గోలి మాధురి మహేందర్ రెడ్డి, అరికెళ్ళ ప్రసాద్, గజ్జెల లావణ్యరాజు, ముక్కెర అనూష ప్రేమ్ సాగర్, జరుపుల మాజీ భాయ్ వెంకట్రాంనాయక్, ఏదుల ప్రమీల రమేష్, పోడమేకల మమతా సంపత్, మామిడి అశోక్, ఎంపిటిసిలు మేకల శ్రీనివాస్, వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, నాయకులు గుర్రం సుధాకర్, కొమ్ముల భాస్కర్, వెంకన్న, రవీందర్, రమేష్, రామకృష్ణ, కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వినూత్న నిరసన

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూములు కట్టి ఇస్తానని 9 ఏండ్లు గడుస్తున్న ఆహామీ ఇప్పటికీ నెరవేర్చలేదని వరంగల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కల్లుగుడాలు, మేకపోతులతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బీజేపీరాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్లో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో ధర్నాకార్యక్రమం నిర్వహించారు. అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలంటూ, అల్లుడు వస్తే ఎక్కడ పడుకో పెట్టాలే దొర, కేటీఆర్‌కు విలాసం పేదలకు దక్కని ఆవాసం దొర, డబుల్ బెడ్‌రూమ్ ఇస్తావా ఇయ్యవాదొర, శ్రావణమాసం దొర ముహూర్తానికి వస్తున్నారా, ఫామ్‌హౌస్ నుండి లే దొర,మాకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వు దొర, అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు వంద మందికి పైగా డబుల్ బెడ్ రూమ్‌లు కావాలని దరఖాస్తు పెట్టుకున్న వారితో కళ్ళు ,గుడాలు, మేకపోతులతో నిరసన ర్యాలీ చేపట్టి ధర్నాలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ శాసనస భ్యులు వన్నాల శ్రీరాములు, మొలుగూరి బిక్షపతి, వరంగల్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ విజయచందర్,రత్నం సతీష్‌షా, వన్నాల వెంకట్రమణ, కుసుమ సతీష్, జలగం రంజిత్, గటిక అజయ్‌కుమార్, వన్నాల వెంకటరమణ, స్వామి బాకం హరీష్, మాదాసి రాజు, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు

నవతెలంగాణ-వరంగల్



మహా నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పెండింగ్ బి ల్లులను వెంటనే చెల్లించాలని హన్మకొండ జీడబ్ల్యుఎంసీ కాంటాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోబల్దియా కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషాకు సోమవారం వినతిపత్రం అందజేసిన అనంతరం కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు మాటాడారు. జీ డబ్ల్యా ఎంసీ అభివృద్ధి పనులు పూర్తయి ఏడాది గడిచినా ఇంతవరకు బిల్లు రాకపోయే సరికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. జూన్ 2022 నుండి పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ సర్కిల్ ఆఫీసులో పనిబిల్లులు ప్రక్రియ పూర్తిఅయిందన్నారు. బిల్లులు చెల్లించకుంటే 2023 ఆగస్ట్ 1 నుండి పనులను నిలిపి వేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఎండి.ఆదిల్, కోశాధికారి కర్రు రమేష్, కృష్ణంరాజు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెరుకారి శ్రీధర్‌రావు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మున్సిపల్, ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రివర్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 47వ పుట్టినరోజు వేడుకలను ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి, మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తనదైన మార్కు పాలనతో, ముందుచూపు తత్వంతో హైదరాబాద్ నగరాన్ని విశ్వానికి పరిచయం చేశాడన్నారు. దేశంలోని ఏ రాష్ట్రానికి రాని పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రపంచ స్థాయి కంపెనీల పెట్టుబడులను రాష్ట్రానికి మళ్లించి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను అందజేసిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని ఆయన కొనియాడారు. ఎప్పటికి నలుగురికి ఆదర్శంగా నిలబడే ఆయన తన జన్మదినాన్ని వినూత్న రీతిలో, సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పట్టణాభివద్ధిలో సైతం తనదైన ప్రణాళికతో పట్టణాలను వినూత్న రీతిలో అభివద్ధి పరిచిన ఘనత కేటీఆర్ కుదక్కుతుందన్నారు. పట్టణాభివద్ధిలో దేశంలోనే పలు అవార్డులు పొందినటువంటి మంత్రిగా, యువతకు స్ఫూర్తి ప్రదాతగా కేటీఆర్ నిలుస్తాడని అన్నారు.

ఉద్యోగాన్ని వదిలి ఉద్యమంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తండ్రితోపాటు కష్టపడ్డ తనయుడిగా, ఉద్యమకారుడిగా ఎంతో కృషి చేశారని పొగిడారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ గౌడ్, నర్సింగరావు, నాయకులు కేశవరెడ్డి, పులి రజినీకాంత్, సంపత్‌రెడ్డి, లక్ష్మణ్ తో పాటు వివిధ డివిజన్లకు సంబంధించిన అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజావాణి సరైన వేదిక : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సరైన వేదికని అన్నిశాఖల అధికారులుగుర్తించి సమస్యల పరిష్కారానికి మొదటిప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్వినితానాజీవాకాడే,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్స, వరంగల్ ఆర్డీవో వాసుచంద్ర, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీఏ పీడీ సంపత్‌రావు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వినతులను స్వీకరించారు. కలెక్టరెట్‌లోని సమావేశహాలు ముందు ఏర్పాటు చేసిన ఈవిఎం అవగాహన కేంద్రం దగ్గరికి కలెక్టర్ ముందుగా చేరుకొని అక్కడి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రజావాణి సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేస్తారని వారికి ఓటు హక్కు వినియోగంపై అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటువేసే పద్ధతిని వివరించి అవగాహన కల్పించాలన్నారు.



అనంతరం వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 88 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాటాడుతూ వివిధశాఖల అధికారులు ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్‌వివరాలు భూ సమస్యలు 30,డిస్టిక్ ఎంప్లాయిమెంట్ 1, కలెక్టరేట్ వరంగల్ 1,ఇతర సమస్యలు 56 వినతులను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యంవద్దు : కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయవద్దని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశమందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు సమర్థవంతంగా పని చేశారని, మరో ఐదురోజులు భారీ వర్ష సూచనలు ఉన్నాయన్న వాతా వరణ శాఖ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, పన్ను వసూళ్లలో వేగం పెరగాలని నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, స్వచ్ఛ సర్వేక్షన్-2023 కార్యక్రమంలో భాగంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కుడా భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు.

ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 18, ప్రాపర్టీ టాక్స్ 11, టౌన్ ప్లానింగ్ 47, వాటర్ 1,హెల్త్, శానిటేషన్ 8, మొత్తం 85 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్, ఇన్చార్జ్ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఆర్ఎఫ్ఓ పాపయ్య, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కష్ణ రావు, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ ఓ శ్రీనివాస రావు, డీఎఫ్ఓ శంకర్ లింగం,డిప్యూటీ కమిషనర్ లు శ్రీనివాస్ రెడ్డి, జోనా తదితరులు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుష్‌ను విజయవంతం చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని పక్క ప్రణాళికతో సంబంధిత అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ పీ.ప్రావిణ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమంపై వైద్యఆరోగ్యశాఖ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్వని తానాజీ వాకాడే సమావేశం నిర్వహించారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వెలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి, జీ.వాజంత్రి, మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనుష్ అంతిమ లక్ష్యం రెండేళ్లలోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు టీకాలు వేయించి పూర్తి రోగనిరోధకతను నిర్ధారించడమన్నారు. వైద్యసిబ్బంది గ్రామాల వారిగా, ఆరోగ్య ఉపకేంద్రాల వారిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా లెఫ్ట్, డ్రాప్ అవుట్ చిల్డ్రన్స్, గర్భిణీ స్త్రీలజాబితా తయారు చేసుకొని ఏ రోజు ఎక్కడ వ్యాక్సినేషన్ ఇవ్వబడుతుందో అట్టి సమాచార తెలియజేసి వారికి వ్యాక్సిన్ అందించాలన్నారు. ఇంటెన్స్ ఫైడ్‌మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ద్వారా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో నిర్వహించాలని తెలిపారు. అదేవి ధంగా డీడబ్ల్యూ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్స్‌లలో పిల్లలకు, జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి చదు వుతున్న చిన్న పిల్లలకు డీఆర్డీఓ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాల ద్వారా గ్రామాల్లో ఇంకా వ్యాక్సినేషన్ వేయిం చుకోని పిల్లల గురించి వారి తల్లిదండ్రులతో చర్చించిఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 100శాతం పూర్తి చేయాలన్నారు. పిల్లలకు సమ యానికి రోగ నిరోధక టీకాలు వేయించాలని, నిర్దిష్ట సమయంలో నిర్ణీత వ్యాక్సినేషన్ చేయించాలని ,అపుడే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు.

ఈ వ్యాక్సి న్ల వల్ల ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడ కుండా పిల్లల్ని కాపాడుకోవచ్చని చెప్పారు. పుట్టిన వెంటనే పిల్లలకు నేషనల్ ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ ప్రకారం వ్యాక్సినేషన్లు ఇవ్వడం వల్ల డిఫ్తీరియా, పెర్ట్యూసిస్, టెటనస్, పోలియో, మీజిల్స్, బీసీజీ, టీబీ,హెపిటైటిస్-బి, హిమోఫిలస్ ఇన్ ఫ్లూయెంజా టైప్ బి, డయేరియా, మంప్స్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చునిచెప్పారు. ముఖ్యంగా 12 వాక్సినేషన్లు అత్యంత కీలక మని, చికెన్ పాక్స్, డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్ వ్యాక్సీన్, హెపటైటిస్ ఎ, హెపటైటిస్ బి వ్యాక్సీన్, ఇన్‌ఫ్లూ యెంజా టీకా, హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సీన్, జపనీస్ ఎన్సెఫలిటిస్ (బ్రెయిన్ ఫీవర్) టీకా, మీజిల్స్, మంప్స్ వ్యాక్సీన్, మెనింగోకోకల్ వ్యాక్సీన్, న్యూమోకోకల్ టీకాలను మరిచిపో కుండా ఇప్పించాలని చెప్పారు.

వ్యాక్సి నేషన్ల వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరిగి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడకుండా ఉంటారని, సమయానికి వ్యాక్సీన్లు ఇప్పించకపోతే చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందన్నారు. మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని జిల్లాలో పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధి కారి వాసంతి, డీడబ్ల్యు ఓ శారద, డీఆర్ డీఏపీడీ సంపత్ రావు, ఇమినైజేషన్ అధికారి డాక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-శాయంపేట



వైద్య చికిత్స కోసం వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబా టు లో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సందర్శించారు. అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. పిహెచ్సి లో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబాలుతున్నాయా అని వైద్యాధికారిని ప్రశ్నించారు. పల్లె దావఖానలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ వస్తున్నారా అని ప్రశ్నించడంతో, ల్యాబ్ టెక్నీషియన్ ఏకాంతం విధులకు హాజరవుతున్నారని డాక్టర్ సాయికష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చికిత్స కోసం వచ్చే ప్రజలకు వైద్యసిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. సర్పంచ్ కందగట్ల రవి శాయంపేట గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఈజీఎస్ నుండి 20 లక్షల నిధులు మంజూరయ్యాయని, సిడిఎఫ్ నుండి మరొక 30 లక్షలు కేటాయిస్తే ప్రగతి సింగారం జిపి మాదిరిగా మండల కేంద్రంలో నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యేకు విన్నవించడంతో, స్పందించిన ఎమ్మెల్యే నిధులు కేటాయినిస్తానని హామీ ఇచ్చారు. తొందరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు. వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

దేశం హర్షించదగిన నేత కేటీఆర్ : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట



దేశం హర్షించదగిన నేత కేటీఆర్ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి బీఆర్ఎస్ శ్రేణులతో సంబురాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ పార్టీ వర్కింగ్‌కమిటీ అధ్యక్షులుగా, రాష్ట్రమంత్రిగా కేటీఆర్ సమర్థతను చాటుకున్నారన్నారు. ఐటీ రంగంలో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషిచేసి బెంగుళూరు ను మించి తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడాన్నారు. రాష్ట్ర ప్రజలు మెచ్చిననేతగా కేటీఆర్ ఎదుగడం గర్వకారణమన్నారు. నేటి యువతకు కేటీఆర్ మార్గదర్శకంగా నిలిచాడన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవలు అందించడం కోసం నిండునూరేండ్లు మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజనీకిషన్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి,నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నామాల సత్యనారాయణ, గోనె యువరాజు, దార్ల రమాదేవి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం 12 వార్డుకు చెందిన మాడిశెట్టి స్వర్ణలత, నాగుర్లపల్లి గ్రామానికి చెందిన గుడ్డేటి రాములుకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1.50 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు.

పార్లమెంటరీ ఫాసిజం అమలు చేస్తున్న మోడీ

న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రధాని మోడీ దేశంలో పార్లమెంటరీ ఫాసిజం అమలు చేస్తున్నారని సిపిఐ ఎంఎల్‌న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోవర్ధన్ అన్నారు. సోమవారం ఖిలావరంగల్ పెట్రోల్ బంక్ ఏరియాలో ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోవర్ధన్ మాట్లాడుతూ గత రెండునెలలుగా మణిపూర్‌లో కుకీ,నాగా జాతుల ప్రజలపై మోడీ, బీరెన్‌సింగ్ ప్రభుత్వాలు కుట్రపూరితంగానే దాడులు, హత్యలు, అత్యాచారాలు చేస్తున్నాయని విమర్శించారు. మణిపూర్‌లో హింసకాండ చేసేందుకే ప్లాన్ ప్రకారం ఇంటర్నెట్ సేవలుబంద్ చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నాగకుకి ప్రజలపై ఊచకోతకు పాల్పడుతున్నాయని విమర్శించారు.ఇప్పటికే మణిపూర్ రాష్ట్రంలో కేంద్రసాయుధ బలగాల చట్టం అమలవుతున్నదని, భూములు అంబానీ, ఆదానీలకు అప్పగించారని ఆదివాసీల రక్షణకోసం భారత రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూలలో ఉన్న హక్కులు కాలరాచి వేయబడ్డాయని ఆదివాసీ ప్రజలు నివసిస్తున్న అటవీప్రాంతాన్ని రిజర్వ్‌ఫారెస్ట్‌గా ప్రకటించి వారిని సేద్యం చేసుకోనివ్వడం లేదని ఆయన అన్నారు. సమావేశంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వర్‌రావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయఖన్నా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిల ఆదేశాల మేరకు సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్ ఆధ్వర్యంలో కేఎస్ఆర్ సంస్థ (సిఎస్ఆర్‌ఫండ్) ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 18-45 ఏళ్లలోపు మహిళలు 30 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సురేష్, వార్డుసభ్యులు, బెజ్జంకి సాంబ య్య, ముక్కెర రాజు, లింగాల తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ భాస్కర్, రవి, శంకరావు, రఫీ, రఘుపతి, సుధాకర్, బొంబాయి సాంబయ్య, అంగనివాడి టీచర్స్, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జక్కుల రాజబాబు

నవతెలంగాణ-కాజీపేట

మడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జక్కుల రాజాబాబు సోమవారం సిఐ వేణును మర్యాద పూర్వకంగా కలిసి పదవిబాధ్యతలు స్వీకరించారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ రాజబాబు గతంలో శాయంపేట, ఆత్మకూర్, వరంగల్ ట్రాఫిక్‌లో విధులు నిర్వహించారు. ఇటీవల నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సై బదిలీలలో భాగంగా మడికొండ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

గర్భధారణకు సమర్థవంతమైన పద్ధతి ఐవీఎఫ్

ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ డాక్టర్ కావ్యరావు

ఘనంగా వరల్డ్ ఐవిఎఫ్ డే వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



గర్భాదారణకు ఐవిఎఫ్ సమర్థవంతమైన పద్ధతి అని, 1978 నుండి మిలియన్ల మంది ఐవీఎఫ్ పిల్లలు జన్మించారని ఒయాసిస్ ఫెర్టిలిటీ వరంగల్ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో వరల్డ్ ఐవిఎఫ్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆస్క్ ఓయాసిస్ ఫెర్టిలిటీ పేరుతో ఏఐ- ఆధారితమైన ప్లాట్ ఫారంను ఓయాసిస్ ఫెర్టిలిటీ హెడ్ డాక్టర్ జలగం కావ్య రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐవిఎఫ్ విజయాన్ని ప్రాముఖ్యతను వివరించారు. అస్థిరమైన జీవనశైలి తాము తల్లిదండ్రులు అయ్యే అవకాశాన్ని ఆలస్యం చేసుకోవడం,పర్యావరణ కారణాలు మొదలైనవి సంతానలేమి సమస్య పెరుగుదలకు దారితీశాయన్నారు. జంటలు సంతానలేమి సమస్యను అధిగమించడానికి అత్యాధునిక సాంకేతికతతో కూడిన వ్యక్తిగత సంతాన సాఫల్యచికిత్సలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఐవిఎఫ్ ద్వారా వేల జంటలకు కలిగి అవకాశాన్ని బహుమతి గా ఇచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో ప్రస్తుతం 30 కేంద్రాలు ఉన్నట్లు ఆమె తెలిపారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కోమి అజ్మీరా కు తమ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా జర్నలిజం వత్తిగా భావించి విలేకరులుగా పనిచేస్తున్నారని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని ఈ వత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి గా నిరంతరం పనిచేస్తూ ఉన్నారని అన్నారు. ఎండనక, వాననక, చలనక రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా కృషిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు బోనాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం రంజిత్, లీగల్ అడ్వైజర్ గొల్లపల్లి అశోక్‌కుమార్, ముఖ్య సలహాదారులు చిదురాల వేణుగోపాల్, నాగుల రాజు, భూక్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : ఎంఈవో జి.రాము



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై పాటు పడాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వప్రైవేటు పాఠశాలల్లో విధిగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్ సాయిలు చంద్రశేఖర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గార్ల యువత



నవతెలంగాణ-గార్ల

భారీ వర్షాలతో కామేపల్లి మండలంలోని లింగాల వెళ్లే ప్రధాన రహదారిపై వృక్షంపడి రాకపోకలు నిలిచిపోవడంతో వెంటనే స్పందించిన గార్లకు చెందిన యువకులు సోమవారం చెట్లను తొలగించి మానవత్వం చాటుకున్నారు. రోడ్డుకు అడ్డంగా పడిఉన్న చెట్టువలన సుమారుగా గంట పాటు రాకపోకలకు అంతరాయం కలుగగా గార్ల మండలానికి చెందిన కొందరు యువకులు వాహనదారులతో కలిసి అడ్డంగా ఉన్నచెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.మార్గంమధ్యలో పడివున్న చెట్టును తొలగించి వాహన దారులకు ఇబ్బందిని తప్పించిన గార్ల యువతను వాహనదారులు, స్థానికులు అభినందించారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వెంటనే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ప్రధానసమావేశ మందిరంలో ఆయన అదనపు కలెక్టర్లు ప్రఫులు దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రఘునాథపల్లి మండలం మంగల్బండ్ల తండాకు చెందిన రొయ్యల యాదగిరి తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం భూములు ఆక్రమణ గురవుతున్నాయని కాపాడాలని దుంపల సంపత్, జనగామ పట్టణం దుర్గానగర్ కాలనీ సిసి రోడ్డు డ్రైనేజీ పనులు చేయాల్సిందని కాలనీవాసులు శ్రీనివాస్ తదితరులు కోరారు. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన గడ్డం చంద్రయ్య తను నాలుగు సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతున్నారని వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. వెంకిర్యాల గ్రామానికి చెందిన తల్లం బుచ్చి రాములు తదితరుల మధ్య వారసత్వ భూ సమస్యలు ఉన్నందున పరిష్కారం అయ్యేంతవరకు రైతుబంధు నిలిపివేయాలని దరఖాస్తు చేశారు. దేవరుప్పుల మండలం బంజర గ్రామానికి చెందిన పటూరి కోటయ్య తన వద్ధాప్య పింఛన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చేలురు అంజయ్య తన పట్టేదారు పాస్ పుస్తకం ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వివిధ శాఖలకు సంబంధించి 60 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు.వెంటనే పరిష్కరించి పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనగామ స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, సుహాసిని, డిఆర్డిఓ పిడి రామిరెడ్డి, జెడ్పి సీఈవో వసంత, డిపిఓ రంగాచారి, సిపిఓ ఇస్మాయిల్, జిల్లాలను వివిధ విభాగాల అధికారులు కలెక్టర్ పరిపాలనాధికారి మనసూరి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవి డ్‌తో కలిసి ప్రజల నుండి దరఖాస్తు లు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు గ్రీవెన్స్‌లో వచ్చి న దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కారం చూపాలన్నారు.ఈ సందర్భం గా బయ్యారం మండలం బాలాజీ పేటకు చెందిన గ్రామస్తులు తునికాకు సేకర ణ చేసి జీవోనోపాధి చేసుకుంటున్న మాకు 2016 నుండి రావాల్సిన బోనస్ బకాయిలు ప్రభుత్వం ఈ సంవత్సరం విడుదల చేయగా ప్రజాప్రతినిధులు, ఇతర వ్యక్తులు అన్యాయంగా వారికి చెందిన, అసలు తునికాకు సేకరణ చేయని వారు పేరుపై ఖాతాలు తెరిపించి డబ్బులను తీసుకుంటున్నారన్నారు. తమ తునికాకు సేకరణ బోనస్ డబ్బులను కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎండి ఇంతియాజ్ తన భార్య అనారోగ్య సమస్యల వల్ల వరంగల్ జిల్లాలో ఉంటున్నామని తమ కూతురు పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో అప్పటి కలెక్టర్ కోటాలో అడ్మిషన్ పొంది చదువుతుందని, ఇపుడు వరంగల్ కేంద్రీయ విద్యాలయంలో ట్రాన్స్ఫర్ అడ్మిషన్ తీసుకొనుటకు జన్మ ధ్రువీకరణ పత్రంలో వయస్సు తక్కువగా ఉన్నదని తెలిపినందున సరిచేసి ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం పెద్దకిష్టాపురానికి చెందిన గాజుల ప్రీతి తమది కులాంతర వివాహమని పుట్టింటి వారినుండి ఎటువంటి ఆధారం లేదని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని కూలీ పనిచేసుకుని జీవిస్తున్నామనిఎస్‌సి,ఎస్టీలోను ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామానికి చెందిన బొజ్జ సుమలత తను ఎస్‌సి కులానికి చెందినానని కూలిపని చేసుకుంటూ ఇద్దరు పిల్లల్ని చూసుకుంటున్నానని ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉందని మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ నందు కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. జిల్లా కలెక్టరేట్‌కు వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు వెతుకుటకు ఇబ్బంది కలుగకుండా సంబంధిత శాఖల చిరునామాను తెలియజేసే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని గాంధీ పురానికి చెందిన వారు కోరారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణిలోవచ్చిన(192) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారచర్యలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జెడ్పి సి.ఈ.ఓ రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి : కలెక్టర్ కె.శశాంక

పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు మీకు కేటాయించిన హాస్టల్స్ నిర్వహించాలని సమస్యలు ఉన్న చోట పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,కేటాయించిన మండలాలను తనిఖీ చేయాలి.డిపిఓ మునిసిపల్ సిబ్బంది సానిటేషన్ పై దృష్టి పెట్టాలని, డిహెచ్ ఎస్ఓ, సిపిఓ కలెక్టరేట్‌లో సైనేజ్, ఆర్‌టిఓ బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలనున్నారు. డివిహెచ్ఓ హరితహారంకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఐడిఓసిలో పరిశుభ్రతపై ఉద్యోగులు ప్రాధాన్యత ఇచ్చి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఆర్‌డిఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పెగడపల్లి గ్రామానికి వచ్చేదారిలో మధ్యలోనే నిలిచిపోయిన రోడ్డు పను లు త్వరగా ప్రారంభం అయ్యే లా తగిన చర్యలు తీసుకోవాల ని ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు పెనుక రామచం దర్ ఎమ్మెల్యే సీతక్కను కోరారు. అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసు కొని వచ్చిన ఎమ్మెల్యే సీతక్కను సోమవారం ములుగు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీతక్కను కోరారు.

రైతులకు లాభాలను పెంచుకోవడంలో సహాయపడుతున్న గోద్రెజ్ ఆగ్రోవెట్ పీవైఎన్‌ప

నవతెలంగాణ-వరంగల్

గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ కంపెనీ పీవైఎస్‌ప బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు ఎకరాకు అయ్యే సాగు ఖర్చును గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంది. ఈసందర్భంగా జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ... జీఏవీఎల్ వద్ద తాము పర్యావరణ అనుకూల పత్తి ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ ఉత్పాదకత, లాభదాయకతను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. తమ పీవైఎన్‌ప బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు గణనీయంగా ఖర్చును తగ్గిస్తున్నాయన్నారు. తద్వారా వారి ఆర్థిక విజయానికి సహకరించడం తాము గౌరవంగా భావిస్తున్నామన్నారు. భారతీయ రైతుల జీవనోపాధిని పెంచడమే తమ అంతిమ లక్ష్యం కాబట్టి, పీవైఎన్‌ప ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కింద కొత్త సాంకేతికతలను పరిచయం చేయడానికి, కొత్త మిశ్రమాలు, సూత్రీకరణలను ఆవిష్కరించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పీవైఎస్‌ప బ్రాండ్ విజయానికి 15 సహ- బ్రాండెడ్ కంపెనీలు, బహుళజాతి సంస్థలు, భారతీయ కంపెనీలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం కారణమని చెప్పవచ్చున్నారు. పీవైఎన్‌ప బ్రాండింగ్ నాణ్యత నియంత్రణను నిర్ధారిస్తుందన్నారు. గోద్రెజ్, దాని సహ-మార్కెటర్ల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేస్తూ రైతుల మధ్య నమ్మకాన్ని కలిగిస్తుందని ఆయన చెప్పారు.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు






నవతెలంగాణ-లింగాలఘనపురం

మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని జీడీకల్ గ్రామంలో శ్రీ వీరాచల జిడికంటి రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. గుమ్మడివెల్లి గ్రామంలో కెసిఆర్ పల్లె ప్రకృతి వనంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బండ్లగూడెం గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. వారితో పాటుగా జిల్లా నాయకులు బోల్లంపల్లి నాగేందర్, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్, సర్పంచ్ పరకాల రాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, సర్పంచ్‌లు ఉంగరాల శ్రీధర్, కత్తుల శ్రీపాల్, ఎంపీటీసీలు తీగల సిద్దు గౌడ్, గోలి రాజీ రెడ్డి, పాక్స్ చైర్మన్ ఋషిగాంపల ఉపేందర్, పాక్స్ వైస్ చైర్మన్ చౌదరపల్లి విజయ్ భాస్కర్, పాక్స్ డైరెక్టర్‌లు గుర్రం బాలరాజు,వేముల కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఋషిగాంపల ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు మార్కు శ్రీనివాస్ రెడ్డి, రామబ్రహ్మం, సంగి రాజు, శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శనిగరం నరేష్, గ్రామశాఖ అధ్యక్షులు బీరం లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు కొత్తకొండ గోవర్ధన్, కామిడీ రాజశేఖర్, నవాబుపేట కోదండ రామస్వామి వర్కింగ్ చైర్మన్ తీగల శ్రీనివాస్, జిల్లానాయకులు అంతగల్ల రామచందర్, బోయినీ రాజు, కాతం కుమార్ స్వామి, సురేందర్ రెడ్డి, జెగ్గం ఆనంద్,ముత్తినేని ఉపేందర్, బోల్లంపల్లి మహేందర్, గండి శ్రీనివాస్, నర్ర దర్శన్ ఒడ్డి, గోపాలదాసు ఉపేందర్, మల్లా రెడ్డి, ఎడ్లరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బస్వాగని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం మండలంలో శ్రీ జిడికంటి వీరాచల శ్రీ రామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కెక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, భాగ్యలక్ష్మి శ్రీవారి, యాదగిరి, మధు, రాజు, రామచంద్రర్, విష్ణు, కవిత, మహేష్, రవి ,వీరయ్య, సుధీర్ రెడ్డి, సుధీర్, విజయ, గణేష్,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : మంత్రి కేటీఆర్‌కు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల దీవెనలతో ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకున్నారు. సుదీర్ఘకాలంపాటు ప్రజా జీవితంలో ఉండాలని, ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం మండల కేంద్రంలో టిఆర్‌విఎస్, దయన్న దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపారు.కెటిఆర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు దివ్యాంగుల సంక్షేమం కోసం మంత్రి కేటీఆర్‌తో కలిసి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌విఎస్, దయన్న దివ్యాంగుల సేవా సమితి పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగల వెంకన్న, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, బిక్కు, కుమారస్వామి, నారగాని యాకయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

తెలంగాణ ఐటీ రంగానికికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గ నిర్దేశకులుగా మంత్రి కేటీఆర్ నిలుస్తున్నాడని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు, బిఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రాంగణంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, సర్పంచులు బొమ్మగాని కొమురయ్య, ధరావత్ బాలు నాయక్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్నారాణి, కౌన్సిలర్లు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. పాలక మండల సభ్యులు కార్మికులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి కార్మికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు : మంత్రి కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని గూడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్‌కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి కాసిం,వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు జిల్లా నాయకులు,వేణుగోపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నూకలసురేందర్,టౌన్‌పార్టీ అధ్యక్షులు వెంకన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పెద్దవంగర : ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తోనే రాష్ట్రంలో ఐటీ, పారిశ్రామిక రంగాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను వికలాంగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుదీర్, పాలకుర్తి యాదగిరి రావు, ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సంజయ్ కుమార్, జనగాం సత్యనారాయణ, బొమ్మెరబోయిన రాజు, సలిదండి సుధాకర్, జ్ఞానేశ్వర చారి, గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్, బొమ్మకల్లు ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, భూక్యా దాస్రు, మల్లికార్జున చారి, పసులేటి వెంకట్రామయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ షర్ఫోద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, కార్యదర్శి ఎండీ ఇబ్రహీం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, మండల కార్మిక సెల్ ప్రధాన కార్యదర్శి ఏదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : నర్మెట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, ఎండి గౌస్, సర్పంచుల కమాలకర్ రెడ్డి, ఎంపీటీసీ మురళి, నిరటి సుధాకర, జెడ్పీటీసీ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నరసింహులపేట : మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నర్సింహులపేట మండల కేంద్రంలో మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,ఉపసర్పంచ్ కర్ల నాగన్న,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ బొల్లం రమేష్, సంకపల్లి నరసింహారెడ్డి, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మంద వెంకన్న, వార్డు సభ్యులు శివ ప్రసాద్, మదర్, నిమ్మల కుమార్, గంధసిరి రమేష్ తదితరులు ఉన్నారు.

కొత్తగూడ : నవతరాన్ని నడిపిస్తూ మార్గదర్శిగా నిలిచే నాయకుడు మంత్రి కేటీఆర్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిల్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఓడిసిఎం ఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం మన ఊరు మనబడితో ప్రభుత్వ బడి రూపురేఖలను మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రూ, పార్టీ నాయకులు పోదేం కృష్ణ ప్రసాద్, మండల పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, భానోత్ వీరన్న,దారం సమ్మయ్య, పసుల గట్టయ్య, సునారి మోహన్ రావు, సర్పంచులు అజ్మీర మంగమ్మ రవి, అజ్మీరా రజిత రమేష్ నాయక్, పులుసం నారాయణ, ఎంపీటీసీలు బైరబోయిన సదానందం, మోకాళ్ళ సంతోష, రాణి, వెంకటేష్, రమణారెడ్డి, అజ్మీర రాజన్న, జితేందర్, భానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.








గార్ల : కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, నాయకులు ఉమేష్, రావూజీ, ఎండి షఫీ, మీగడ శ్రీనివాస్,వీరన్న వి.వెంకటేశ్వర్లు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

న్యాయమైన జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి







నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు పంచాయతీ సిబ్బంది, కారోబార్లు, బిల్ కలెక్టర్, సిబ్బంది 19 రోజులుగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా బహుజన్ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ ఆదేశానుసారం బీఎస్పీ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ చౌహన్ పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ నిజమైన దేశభక్తులు ఎవరంటే పంచాయతీ సిబ్బంది అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వారి యొక్క డిమాండ్లను పరిష్కరించాలని జీవిత బీమా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి ధారావత్ ప్రతాప్, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంతారావు, గార్ల మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, మండల కార్యదర్శి సుబ్బు, నాయకులు చిత్ర ఉమేష్, బోడపట్ల కిరణ్, బచ్చలి భరత్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మె పట్ల వివక్షతగదని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సోమవారం సందర్శించి వారికి మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యాకయ్య, జీపీ సిబ్బంది గౌరవ అధ్యక్షులు గూడూరి భాస్కర్, మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, జీడి ఆనందం, రతన్ సింగ్, రావుల జగన్నాథం, చిరంజీవి, కొడేపాక శ్రీనివాస్, కాసాని పెద్దులు, రాజశేఖర్, కుంభం రాజు, దామెర రవి, అనిల్, నాగరాజు,సలీం, శ్రీను, బాలనర్సు, నాయకులు ముప్పిడి గంగయ్య,సుధాకర్, పిట్టల శ్రీనివాస్, మహేందర్, మల్లయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వాటర్ మాన్ చాంద్‌పాష ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని జీపి సిబ్బంది సోమవారం నాటికి సమ్మె 19వరోజు చేరుకుంది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్, ట్రాక్టర్ డ్రైవర్ సిబ్బంది ఉన్నారు.

కొత్తగూడ : గ్రామపంచాయతీ కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు చెవిలో పువ్వులతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ అధ్యక్షులు గుగ్గిల వెంకన్న మాట్లాడుతూ గత 19 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ రాకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాంబయ్య, శంకర్, రమణయ్య, రమేష్, నరేందర్, సుమన్, వేణు, నారాయణ చారి, భాస్కర్ పాల్గొన్నారు.

నరసింహులపేట (కురివి) : కొరివి గ్రామపంచాయతీ పరిధిలోని కార్మికుల సమ్మె 19వచేరుకుంది.ఈ సందర్భంగా కార్మికులు ర్యాలీగా ఎంపీడీవో ఆఫీస్ నుండి వీరభద్ర స్వామి గుడిసెంటర్ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మల్లయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం గత 19 రోజుల నుంచి కార్మికుల సమ్మె చేస్తుంటే కనీసం ప్రభుత్వం పట్టించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, జీపీ కార్మికుల మండల అధ్యక్షులు మంజూర్‌అలీ, మండల కార్యదర్శి లచ్చయ్య, రామచంద్రయ్య, కృష్ణ, సుమన్, రమేష్, ఉపేంద్రచారి, వెంకటలక్ష్మి, జేఏసీ నాయకురాలు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటీయు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం సోమవారం స్థానికవేజేళ్ళ సైదులు రావు




భవనంలో ఎస్కే లతీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 19 రోజులుగా గ్రామ పంచాయతీ వర్కర్లు సమ్మె చేస్తుంటే ప్రభుత్వ మొద్దు నిద్రతో చూస్తుందని వారు ఎద్దేవా చేశారు. అధ్యక్షులు ఎస్.కే లతీఫ్, కార్యదర్శి కసనబోయిన అశోక్, కోశాధికారి కావేటి వెంకన్న, ఉపాధ్యక్షులు ఏకాంబరం, సైదులు, రాంబాబు సలహాదారులు చంద్రకళ కోటయ్య, మల్లేశం, సభ్యులు ఆదిశేషులు, స్వామి, వేణు అఖిల్,నాగేష్, వెంకట్‌రెడ్డి, అంజయ్య, పొట్ట య్యా, బాబులతో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించండి

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు సుమారు 18 నెలల వేతన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని వెంటనే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తొర్రూర్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన బకాయిలు చాలాకాలం నుండి పెండింగులో ఉన్నాయని,గత కమిషనర్లు ఇదిగో ఇస్తాం... అదిగో ఇస్తామంటూ... కాలయాపన చేశారని ఆరోపించారు. వేతనాలతో పాటు ప్రావిడెంట్ ఫండ్ జమలు నిలిపివేయడం జరిగిందని వాటిని వెంటనే పునరుద్ధరించి, కార్మికులందరికీ ఈఎస్ఐ, వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. సబ్బులు, కొబ్బరి నూనెలు, చెప్పులు, చీపుర్లు, బ్లౌజులు, ప్రతినెల ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని కోరారు.ప్రతినెల 5వతారీఖున వేతనాలు చెల్లించాలని పై డిమాండ్స్‌ను ఆగస్టు 15 లోపు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతచేస్తామన్నారు. స్పందించిన కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ వీలైనంత తొందరలో ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు నరసింహ, కోశాధికార సర్వపల్లి వెంకన్న, చంద్రయ్య, వెంకన్న, ఎల్లయ్య, చంద్రయ్య, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

ఉచిత వర్క్ బుక్స్, పాఠ్య ప్రణాళికల పంపిణీ



నవతెలంగాణ-జనగామ

స్థానిక జిల్లా ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఒకటి నుండి 5వ తరగతి చదివే పిల్లలందరికీ ఉచిత వర్క్ బుక్కులు, పిల్లలకు బోధించే టీచర్లకు హ్యాండ్ బుక్కులను డిఇఓ రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులు తెలుగు, గణితము, ఆంగ్లము పాఠ్య ప్రణాళికల బుక్కులతోపాటు పిల్లలలో అభ్యసనము పెంపొందించేందుకు వర్క్ బుక్స్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు శ్రద్ధతో చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా టెక్స్ బుక్స్ మేనేజర్ సంపత్, హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు స్థానిక కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు సిఆర్పీలు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల భవనానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న విశ్రాంతి ఉద్యోగుల భవనానికి నిధులు మంజూరు చేయాలని మండల విశ్రాంతి ఉద్యోగులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శంకర్‌సింగ్ నాయకులు, అడప రాజయ్య, వెంకటయ్య అంకమ్మ తదితరులున్నారు.

నూతన ఎస్సై ఓంకార్ యాదవ్‌ను కలిసిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు



నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి పోలిస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి ఓంకార్‌యాదవ్‌ను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురెందుల సమ్మక్క, జిల్లా కమిటీ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఎస్సై ఓంకార్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దురాగతాల గురించి చర్చించారు. పోలీస్‌శాఖ అండగా ఉండాలని ఆకాం క్షించారు. వారివెంట అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సరిత, నిర్మల, రమ తదితరులు ఉన్నారు.



తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నోటు పుస్తకాలను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ చల్వాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు కె.సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో వీరపనేని రామదాసు వెంకట సుబ్బమ్మ జ్ఞాప కార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ గోవిందరావుపేట వాసిమ వీరపనేని రాందాసు-వెంకట సుబ్బమ్మల మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు వీరపనేని డాంగే సుమారు 20 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సుమారు రూ.4లక్షల విలువైన 7200 నోటు పుస్తకాలు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం నాగజ్యోతిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వీసం సమ్మయ్య, వార్డుమెంబర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




బాలల పరిరక్షణ గ్రామ కమిటీలను అభివృద్ధి చేయాలి

సీడీపీవో మల్లీశ్వరి

నవతెలంగాణ-తాడ్వాయి

బాలల పరిరక్షణ గ్రామ కమిటీలను అభివృద్ధి చేయాలని సీడీపీవో మల్లీశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ విసిపిసి కో కన్వీనర్, గ్రామ పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మల్లీశ్వరి హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. బడి బయట పిల్లలు లేకుండా చూడాలని చెప్పారు. అనంతరం డీసీపీఓ మాట్లాడుతూ ఎలాంటి బాలల సమస్యలు లేకుండా బాల్య వివాహాలు, బాల కార్మికులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లలు వారి సమస్యలు చెప్పుకునే అవకాశం తల్లితండ్రులు ఇవ్వాలన్నారు. బాలల సమస్యలు ఉంటే చైల్డ్ లైన్ 1098కు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నరేష్, సోషల్ వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యు, ఏఐఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

మణిపూర్‌లో జరిగిన అత్యాచార నిందితులను వెంటనే శిక్షించి అక్కడి ప్రభుత్వాన్ని భర్త రఫ్ చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎన్ఎఫ్ఐడబ్ల్యు, ఏఐఎస్ఎఫ్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున రాస్తా రోకో నిర్వహించారు. మహిళలను నగ్నంగా ఊరేగించి, మూకుమ్మడిగా అత్యాచారం చేసి హతమార్చిన ఘటన దేశమే తలవం చుకునేలా ఉందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మెతిన్, కుకి జాతుల మధ్య వివాదం సృష్టించింది ఆ రాష్ట్ర బీజేపీనేని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి అక్కడి ప్రభుత్వం నుండి తప్పుకోవాలని అన్నారు. గవర్నర్ పాలన తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డబ్ల్యు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పొన్నగంటి లావణ్య, పుప్పాల వనిత, రేవెల్లి రాధిక, గోలి లావణ్య, పెద్దమాముల సంధ్య, గొట్టే సుమలత, సాయికృష్ణ, పోతుల పవన్, రజి త, మహేశ్వరి, స్వప్న వేగలుపు మమత, బొల్లి సుస్మిత, షాబీర్, రమేష్ చారి, యా కుబ్, గోనెల తిరుపతి, పసునూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్‌లో శాంతిభద్రతలు చేపట్టాలి

డీవైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు బి సంజీవ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మణిపూర్‌లో శాంతిభద్రతలు చేపట్టి మారణకాండకు కారకులైన దుండగులను శిక్షించాలని డీవైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు బి సంజీవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చల్వాయి మోడల్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరిపల్లి జీవన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ 1000 పోస్ట్‌కార్డులు ఈమేయిల్ పంపడం జరిగిందన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణ ఖండను ఆపాలని మానభంగానికి కారకులైన దుండగులను శిక్షించాలని డిమా ండ్ చేస్తూ పీఎం నరేంద్రమోడీకి ఈమేయిల్ పోస్టల్ కార్డులు 1000 పంపడం జరిగిందని ఆసంఘం నాయకులు తెలిపారు ఇంకా మండల వ్యాప్తంగా ఉన్నటు వంటి విద్యావేత్తలు, మేధావులు పీఎం మోడీ మౌనం వీడి మణిపూర్ హింసకు కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈమేయిల్ పోస్ట్‌కార్డులు పంపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ వెంట పిట్టల అరుణ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సంజయ్, శ్రావణ్, అర వింద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పి చైర్మన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షినిల ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మెన్ మల్క ప్రకాష్‌రావు, తాడిచర్ల ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బండి రాజయ్య, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, మండల నాయకులు చెప్యాల రామారావు, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, మండల బీసీసెల్ అధ్యక్షుడు గుమ్మడి రవి, మండల ఉపాధ్యక్షులు సాంబయ్యగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మధుసూదన్‌రావు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్, నాయకులు పాల్గొన్నారు.

గణపురం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్‌యాదవ్, బస్వరాజుపల్లి సర్పంచ్ చెరుకు కుమారస్వామిగౌడ్, కోల జనార్ధన్, గంజి జన్నయ్య, మామిడి నరసింహస్వామి, పోతర్ల మల్లికార్జున్‌యాదవ్, బోయిని సాంబయ్యముదిరాజ్, కట్ల శంకర్, గాజర్ల చింటూగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మార్తశ్రీను, గంపల వేణు, మార్క కుమార్‌గౌడ్, ముప్పిడి శంకర్, వడ్ల యాదగిరి, శనిగరపు రాజేందర్, తిక్క సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : తండ్రి కెసిఆర్‌కి తగ్గ తనయుడు మంత్రి కేటీఆర్ అని, ప్రపంచ దేశాల్లో తెలంగాణకు మంచి పేరు తెచ్చిన మంత్రిగా ముందుకు సాగుతున్న ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఎసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థు లందరికీ రాత పుస్తకాలు, పెన్నులను అందజేశారు. పాఠశాల ప్రత్యేక అధికారిని చల్ల సునీత, మాజీ జెడ్పిటిసి దుర్గ మల్లయ్య, దబ్బెట రాజేష్, పిఎసిఎస్ డైరెక్టర్ హిమాకర్, మల్లేష్, గోగుల రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మహాముత్తారం మండల కేంద్రంలో మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు హర్షినిరాకేష్ ఆదేశాలమేరకు మేరకు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు వావిళ్ళ చంద్రయ్య, భూతం మధుకర్, కాసర్ల రాజకుమార్, బౌతు రామయ్య, వావిళ్ళ రమేష్, రత్నం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మంత్రి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఇంగే మహేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి , బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్‌గౌడ్, కొలుగూరి రాజేశ్వరరావు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలేపాక భిక్షపతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పట్టేం శంకర్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రహీం, సర్పంచ్‌లు నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంబ రంజిత్, పబ్బ శ్రీనివాస్‌గౌడ్, బొక్క భాస్కర్, మామిడిశెట్టి విజయ, పాతపెల్లి సంతోష్, ఎంపీటీసీలు కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, ఐలి శ్రీధర్‌గౌడ్, నాయకులు మాదాడి కర్ణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలోని కమ్మ సంఘం కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. సూరపునేని సాయికుమార్, ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రిగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్‌ని సన్మానించారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, గోవిందరావుపేట, మీడియా కోఆర్డినేటర్ పృథ్వీరాజ్ ఉట్ల, ఎంపీటీసీ వెలిశాల స్వరూప, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, ఎండి బాబల్, మండల కోఆప్షన్ సభ్యుడు, సర్పంచ్‌ల ఫోరం గోవిందరావుపేట అధ్యక్షులు మోహన్‌రాథోడ్, మండల ఉపాధ్యక్షులు చుక్కగట్టయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ దూడపాక రాజేందర్, ప్రసార కార్యదర్శి లౌడియ గణేష్‌లాల్, తొలి మలిదశ ఉద్యమకారుడు గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మంత్రి కేటీఆర్ బర్త్‌డేను మండల కేంద్రంలోని కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ తోట రమేష్ హాజరై కేక్ కట్ చేశారు.మండల అధ్యక్షుడు లక్ష్మీ నారాయణతో కలిసి వృద్ధుల సమక్షంలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమం వృద్ధులకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశనాగ రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సొసైటీ డైరెక్టర్లు నర్రా శ్రీధర్, సిద్దంశెట్టి లక్ష్మణరావు, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, జిల్లా జీవవైవిధ్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మోదుగు బాబు, బీసీసెల్ మండల అధ్యక్షుడు శానం నరేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింహారావు పాల్గొన్నారు.

మంగపేట : మండలంలోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ బర్త్‌డే వేడుకలను కమలాపురం శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షులు చిలకమర్రి రాజేందర్, సలహాదారులు వప్పు వెంకట్ రెడ్డి, గూడా వాసుదేవమూర్తి, మల్లికంటి శంకర్, కుంట ఏడుకొండలు, ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ గాదె శ్రీనివాసచారిలు బర్త్ డే కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, ములుగు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్, గుడిసేవా నాగేశ్వరరావు, ములుగు జిల్లా కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఎస్కే కుర్బాఅలీ, జిల్లా రైతు సమన్వయ సభ్యురాలు ఉప్పుటూరి లలితమ్మ, నాగపురి రాజేంద్రప్రసాద్, నాయకులు రాంగాని నరేందర్, మహదేవ్ రాజేష్, బానోత్ వస్రాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి శ్యామ్‌సుందర్ ఆరెల్లి సత్యనారాయణగౌడ్ తారక రామారావు జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకం చేశారు. వచ్చే ఎలక్షన్‌లో కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. మాజీ ధర్మకర్త గంగిరెడ్డి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

తాడ్వాయి : మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను సోమవారం బీఆర్ఎస్ తాడ్వాయి మండల అధ్యక్షుడు మల్లయ్య అధ్యక్షతన బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిన ఘనత కేటీఆర్‌దేనని అన్నారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలతో రాష్ట్రంలో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు. గాడ్ ఆఫ్ తెలంగాణ కెసిఆర్, ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటీఆర్ అని అభివర్ణించారు. బీఆర్ఎస్ యూత్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేగల సలేందర్, జిల్లా నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, సర్పంచ్‌లు పుల్లూరి గౌరమ్మ, జాజ చంద్రం, నాగేశ్వర్‌రావు, మాజీ మండల అధ్యక్షులు బండారు చంద్రయ్య, ముంద్రాతి రాజశ్రీ, నూశెట్టి రమేష్, ఇంద్రారెడ్డి, పోగు నాగేష్, చల్ల రజనీకర్‌రెడ్డి, సల్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో ఖాళీ ప్రదేశాల్లో, రోడ్లకు ఇరువైపులా బీఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ దేగల సలేందర్ పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సలేందర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ కోసం శ్రమిస్తున్న అవిశ్రాంత శ్రామికుడు, అతి కొద్ది కాలంలోనే తనను తాను నిరూపించుకున్న గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. యూత్ సీనియర్ నాయకులు కోట సురేష్, బందెల తిరుపతి, తడక హరీష్, అప్పాజీ రతన్, ఎల్పీ వెంకటేష్, దుబ్బాక శ్రీను, పెండ్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, వైస్ ఎంపీపీ ఐలయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అరెపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్‌లు పాల్గొని మాట్లాడారు. అనంతరం చిట్యాల సివిల్ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటా రు. చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ మడికొండ రవీంద్రరావు, స్థానిక సర్పంచ్ పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మనరేందర్, డైరెక్టర్‌లు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, గ్రామకమిటీ అధ్యక్షులు, మహిళ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె పాపిరెడ్డి, పల్లె ప్రకాష్‌రెడ్డి, అంకం రవి, అంకం మహేందర్, కుడుతాల శ్రీకాంత్, చిమ్మని రాజేందర్‌లతో పాటు 30 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క సోమవారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలోని మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఆదేవిధంగా మల్లంపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన నేరెళ్ల కనకమ్మ పెంటరాజు, పల్లె బోయిన సారయ్యలు ఇటీవలే మరణించగా వారి కుటుం బాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న వార్డు సభ్యులు నూనెటి ఐలయ్య, కందులూరి సాగర్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, ఫిషర్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోల్కొండ రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాం త్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్‌యాదవ్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల భిక్షపతి, సీనియర్ నాయకులు ల్యాద శ్యామ్‌రావు, ముశిన పెల్లి కుమార్‌గౌడ్, చిట్టిరెడ్డి రాంరెడ్డి, గ్రామ కమిటీ అధ్య క్షులు చంద రాము, గూడెపు రాజిరెడ్డి, దేవేంద్రచారి వనమ వేణు, వనమ శ్రీను, కొలిపాక శ్రీనివాస్ ఎడ్ల అనిల్‌రెడ్డి, నాగుల శ్రీకాంత, కక్కర్ల సాంబయ్య, ములుగు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏల్లావుల అశోక్, ల్యాద లక్ష్మణ్, కొంగరి నరేందర్ మంద కుమార్, తాళ్లపెల్లి సాంబయ్య, ఇటికాల కర్ణాకర్. మహమ్మద్, నాయకులు బాలరాజ్, అఫ్రిది జంగం హరీష్, మహమ్మద్ ఖాజా, పర్వత శ్రీను, ఎడ్ల రాజిరెడ్డి షాపూర్ మహేందర్, షాపూర్ సుధాకర్, గూడెం కరు ణాకర్‌రెడ్డి, కొంగరి రమేష్ కొంగరి పైడి, గొల్లన మొగిలి, చందు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు సీఎంఓ కిషన్ రావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్‌లు అన్నారు. సోమవారం చెల్పూరు ఉన్నత పాఠశాలలో ఏఎంఓ కాగిత లక్ష్మణ్ అధ్యక్షతన ఈశిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల రిసోర్స్ పర్సన్లు పాల్గొనగా కోర్స్ డైరెక్టర్ కాగిత లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న తొలి మెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుపరచడానికి ఈవిద్యా సంవత్సరం ఉపాధ్యా యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 24బ నుండి 26 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థిలో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసంవత్సరం తొలిమెట్టు కార్యక్రమాన్ని పగడ్బందీగా, విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం మండల స్థాయిలో విషయ అంశాల వారీగా శిక్షణ కార్యక్రమం జిల్లాలోని ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జుమ్ము నాయక్, గణపురం మండల మండల విద్యాశాఖ అధికారి చిలువేరు సురేందర్, ఘనపూర్ మండల నోడల్ ఆఫీసర్ ఉప్పలయ్య, జిల్లా ఏఎస్ఓ కరుణాకర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ టి స్వామి, జిల్లా రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.



తొలిమెట్టు కార్యాచరణ ప్రారంభ సమావేశం

నవతెలంగాణ-ములుగు

ఈవిద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండల రిసోర్స్ పర్సన్‌లకు నిర్వహించిన మూడురోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రారంభ సమావే శాన్ని ఏర్పాటు చేశారు. క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత విద్య సంవత్సరం ప్రారంభించబడినటువంటి తొలి మెట్టు కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చినందు వలన ఈవిద్యా సంవత్సరం దానిని బలోపేతం చేయడం జరిగిందని, అందులో భాగంగా ఈరోజు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక భాషా సామర్థ్యాల సాధన కోసం తొలిమెట్టు కార్యక్రమాన్ని ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థుల కోసం 2022-23 విద్యా సంవత్సరం ఆగస్టు 15న ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రణాళిక బద్ధమైన బోధనాభ్యసన ప్రక్రియల వల్లనే ఫలితాలను సాధించగలం అందుకే ఆయా తరగతుల వారిగా బోధనాభ్యసన ప్రణాళికను ప్రణాళిక బద్ధంగా, అర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా మాదిరి వార్షిక, పాఠ్య రోజువారి పీరియడ్ ప్లాన్లను తయారుచేసి ఉపాధ్యాయులకు అందించడం జరిగిందన్నారు.ఈ శిక్షణలో భాగస్వామ్యులైనటువంటి రిసోర్స్ పర్సన్లు మండల స్థాయిలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణలో పాల్గొంటున్న టువంటి రిసోర్స్ పర్సన్లు విధిగా శిక్షణ లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను మండల స్థాయి ట్రైనింగ్‌లో ఉపాధ్యాయులకు చేరవేయాలన్నారు. విద్యార్థుల్లో ఆశించిన ఫలితాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ హర్షం రాజు, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, రిసోర్స్ పర్సన్లు శ్రీరంగం, షర్మిల, రమేష్, దేవి వరప్రసాద్, రాజేష్, 9 మండలాల నుంచి రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.



దామరకుంట జెడ్పీ హైస్కూల్ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీ హైస్కూల్‌లో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. సోమవారం దామరకుంట జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి విద్యా ర్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా బొడ్డు కిషోర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల ప్రసిద్ధి గాంచిన దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు సమస్యలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. చదువులు చెప్పే ఉపాధ్యాయులు మంచి నీళ్ల తాగడానికి మంచినీళ్ల లేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించలేదని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి ఫర్నిచర్ కూడా లేదన్నారు. పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేరని, ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు బొడ్డు సాగర్ తది తరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తాడ్వాయి

ఐటీ శాఖామంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని సీఎం కేసీఆర్ వీఆర్ఏలను క్రమబద్ధీకరించి ఇతర శాఖలలో గ్రామ వర్గీకరించి పేస్కేల్ జీవోను విడుదల చేసిన సందర్భంగా సోమవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు సాయిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మాట ప్రకారం వీఆర్ఏలను రెగ్యులర్ చేసి పేస్కేల్ ఇవ్వడంతో పాటు విద్యార్హతలను బట్టి నచ్చిన శాఖలో ఉద్యోగం చేసే విధంగా వెసులుబాటు కల్పించడం ఆనందంగా ఉందని వీఆర్ఏలు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏలు సాంబశివరావు, చంద్ర ప్రవీణ్, నాలి నాగేశ్వరరావు, రాంబాబు, బేత నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కారోబర్ తండా ప్రతాప్ అకాల మరణం



నవతెలంగాణ-నల్లబెల్లి

నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ కారోబర్ తండా ప్రతాప్ అకాల మరణం చెందిన విషయం తెలవగానే నల్లబెల్లి మండల గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతాప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గత 19 రోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఎంసీపీఐ మండల అధ్యక్షుడు దామ సాంబయ్య, కమిటీ సభ్యులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్‌పాషా, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రాజు, స్వప్న, సదయ్య, రాజకుమార్, చిరంజీవి, మోహన్, కుమార్, స్వామి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నేడు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు : ఆర్సీవో మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహాత్మజ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నడుపబడుతున్న బాలికలు-14, బాలురు-15 కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లను నేడు(మంగళవారం 25వ తేదీ) ఉదయం 10 గంటలకు బాలుర కరుణాపురం, ధర్మసాగర్ మండలం, బాలికలకు ఎల్లాపూర్ హసన్‌పర్తి మండలాల నందు తీసుకుంటున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ వై.మనోహర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఎంజేపీఆర్‌జేసీ సెట్ రాసినవారు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు అర్హులని తెలిపారు. దీనికి సంబంధించిన హాల్ టికెట్, మెరిట్ కార్డ్, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఫాంను తీసుకొని రావాలని సూచించారు.

నాటిన మొక్కలను పరిరక్షించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడమే కాదు నాటిన మొక్కలను పరిరక్షించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ కోరారు. సోమవారం 14వ డివిజన్ పరిధిలోని సుందరయ్యనగర్‌లో మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా జరిగిన హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి కేటీఆర్ జన్మదినంసందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో 14, 3వ డివిజన్‌ల కార్పొరేటర్లు తూర్పాటి సులోచనసారయ్య, జన్ను శీభారాణి అనిల్, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, జిల్లా నాయకులు దుబ్బ శ్రీనివాస్, గంద్రాతి భాస్కర్, సుందరయ్యనగర్ శాఖ అధ్యక్షుడు జంగంరాజు, మాధవి, విజయ, కొంగర సుదర్శన్, ఎండి.సలీం, గంద్రాతి నవీన్, సాత్పాటి సంతోష్, అఫ్జల్, ఎండి.బబ్బు, కొత్తపల్లి అనిల్, సునీల్, చోటు, పసులాది మల్లయ్య, ఈర్ల రాజేందర్, పత్రి సుభాష్, రాజ పోశాలు, పస్తం యాదగిరి, భూక్య శంకర్, రాపర్తి శ్రీనివాస్, కూరతోట సాంబయ్యలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఐకాన్‌గా మంత్రి కేటీఆర్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేయడమే కాక, విదేశీ పెట్టుబడులను తీసుకురావడంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక మార్క్ వేశారని, తెలంగాణ రాష్ట్ర ఐకాన్‌గా మంత్రి కేటీఆర్ నిలిచారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐటి శాఖామంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా కేక్‌కట్ చేసి రోగులకు, విద్యార్థులకు, వైద్య సిబ్బందికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తండ్రికి తగ్గతనయుడిగా భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఐటీరంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేస్తూ, విదేశీ కంపెనీలను రాష్ట్రంలో నెలకొల్పడానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. దీంతో లక్షలాది మంది యువకులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. అనంతరం పిహెచ్‌సీ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, సర్పంచ్ కందగట్ల రవి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పిఏసిఎస్ చైర్మన్ కుసుమశరత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ సుమన్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2023-24 సంవత్సరంలో పండ్లతోటల పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో పండ్ల తోటల పెంపకంపై హార్టికల్చర్, అగ్రికల్చర్, ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎంపీపీ అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పండ్లతోటల పెంపకానికి దరఖాస్తులను రైతుల నుండి ఆహ్వా నిస్తున్నట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతు దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా తోటల పెంపకానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా మూడేళ్లపాటు తోటల పెంపకానికి కావలసిన మెయింటెనెన్స్ సైతం ప్రభుత్వమే సమకూర్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,చిన్న, సన్న కారు రైతులు. ఎస్సీ, ఎస్టీ, రైతులకి 10 ఎకరాలు మాత్రమే కలిగి ఉండా లన్నారు. చిన్న సన్నకారు రైతులకి 5 ఎకరాలు మాత్రమే కలిగి ఉండాలన్నారు. పైవిధంగా ఉన్నవాళ్లందరికి 5 ఎకరాల వరకు పండ్ల తోటలు పెంచుకోవడానికి ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండాలి, బోరు బావి కలిగి ఎలక్ట్రిసిటీ ఉన్నవారు అర్హులుగా ప్రకటించారు. దరఖాస్తులను గ్రామపంచాయతీల్లో, ఉపాధిహామీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





నవతెలంగాణ-వర్ధన్నపేట

గ్రామ రెవెన్యూ సహాయకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పేస్కేల్ అమలు చేస్తూ సోమవారం జీవో విడుదల చేశారు. ఈసందర్భంగా వీఆర్ఏలు వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు కెటిఆర్ జన్మదినం సందర్భంగా వీఆర్ఏలకు పేస్కేల్ జీవో మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ వర్ధన్నపేట మండల వీఆర్ఏలు అంబేద్కర్ సెం టర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా జేఏసీ కో-చైర్మన్ పూజారి సురేష్, కో-కన్వీనర్ సంకూరి సాంబయ్య, వీఆర్ఏ నాయకులు కాగిత సంపత్, ఇటుకల సాంబరాజు, గూగులోతు స్వాతి, కొండేటి ప్రతిభ, గట్టికోప్పుల అరుణ, సంకురి ప్రవీణ్, ఆకుల మురళీమోహన్, వేల్పుల సురేష్, పద్మ, యుగంధర్, బాలరాజు, అభిషేక్, ప్రభాకర్, సాంబరాజు తది తరులు పాల్గొన్నారు.

ఏసీపీగా తిరుమల్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట ఏసీపీగా పుప్పాల తిరుమల్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో విధులను చేపట్టారు. ఇప్పటివరకు ఏసీపీగా కొనసాగిన సంపత్‌రావు ఇంటెలిజెన్స్‌లోకి బదిలీ అయ్యారు.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని మాందారిపేటలో మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య రాష్ట్ర నాయకులు కొమ్ముల సదానందంలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, యువజన జిల్లా నాయకులు ఉదారి మహేష్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో నాయకులు పెంబర్తి వినయ్, రేణిగుంట్ల పృథ్వీరాజ్, బలంతుల రాజు, కోల రమేష్, లక్ష్మణ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని నేరేడుపల్లిలో సిరికొండ యువసేన జిల్లా నాయకులు బేరుగు రాకేష్, అరిఫ్, సందీప్, లడ్డు, కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

పర్వతగిరి : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ ఆవరణలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, మాజీ జెడ్పీటీసీ లునావత్ పంతులునాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, సందెల రాములు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ: దీక్షకుంట రైతు వేదికలో కుట్టు శిక్షణ శిబిరం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, దీక్షకుంట సర్పంచ్ ఆలకుంట సురేందర్, ముదిగొండ గ్రామ సర్పంచ్ కొర్లపాటి శైలజప్రభాకర్, దీక్షకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు సలేంద్ర ఓంకార్, వల్లాజీ శ్రీకాంత్, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మట్టెవాడ: రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకఅభిషేకం, అర్చనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పననవీన్ చేతుల మీదుగా మొక్క లు నాటారు. తదనంతరం పెద్ద ఎత్తున సుమారు 500 మంది స్థానికులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆప్పరాజు రాజు, సభ్యులు చిట్టిమళ్ళ సురేష్, కటకం రాములు, పప్పుల మంజుల, బిట్ల శేఖర్, గంగిశెట్టి హరినాథ్, సామజికవేత్త రాజేంద్రప్రసాద్, ముఖ్య అర్చకులు తనుగుల రత్నాకర్, అర్చకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మున్సిపల్ ఐటిశాఖ మంత్రివర్యులు ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయడానికి భగవంతుని కృప కలగాలని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు(శీను) అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా 55 డివిజన్‌లో కేక్‌ను కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. తండ్రికి తగ్గ తనయుడు జనం మెచ్చిన నేత, బంగారు తెలంగా ణ కై తండ్రికి చేదోడు వాదోడుగా ఉండి అహర్నిశలు శ్రమిస్తున్న కల్వకుంట్ల తారక రామారావు రాబోవు రోజులలో తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా కొనసాగుతాడని కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో అన్నివర్గాల ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నందున, కేటీఆర్ సీఎం అవుతారన్నారు. ఈకార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు సాయి, పూర్ణచందర్, మోహన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను రెడ్లవాడ కుట్టుశిక్షణ కేంద్రంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రావుల శ్రీలతప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలు అగ్రగామిన నిలుస్తున్నాయన్నారు. జిల్లా సమైక్య అధ్యక్షురాలు గుండెబోయిన రజిత శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అలంకానిపేట, తోపనపల్లి, పెద్దకోర్పోలు గ్రామాల్లోని కుటుంబ శిక్షణ కేంద్రాల్లో, గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కేటీఆర్ బర్త్‌డే వేడుకలు నిర్వహించారు.

ఐనవోలు: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి, పరిశ్రమల వాణిజ్య, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువ నాయకులు రామారావు జన్మదిన సందర్భంగా ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మండల నాయకులు.ప్రత్యేక పూజలు చేశారు. వీరివెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, దేవాలయం చైర్మన్ మజ్జిగ జైపాల్, రైతుబంధు కోఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్ జన్ను కుమారస్వామి, దేవస్థానం డైరెక్టర్లు మాజీ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, వార్డ్‌మెంబర్లు పాల్గొన్నారు.

నల్లబెల్లి: కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్‌లు సకల గుణాభీ రాముడు కేటీఆర్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి బాణాసంచా పేల్చి, మిఠాయిలను పంచారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


కమలాపూర్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖామంత్రి, కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రం బస్టాండ్ కూడలి వద్ద ఎంపీపీ తడక రాణిశ్రీకాంత్, జెడ్పీటీసీ కళ్యాణిలక్ష్మన్‌రావులు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, సర్పంచ్ విజయతిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నవీన్‌కుమార్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి









నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవధిక సమ్మె సోమవారం 19వ రోజుకు చేరింది. గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ నెక్కొండలో గ్రామపంచాయతీ కార్మికులు చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా నిరసన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే మా డిమాండ్స్ ను పరిష్కరించాలని లేనియెడల ఈనెల 27వ చలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సాయిలు, చిలకలపల్లి వీరస్వామి, కారోబార్ శ్రీనివాస్, పాషా గజ్జల శివరాజు, గుగులోతు రవి, కిషోర్, రాజు, రవి సతీష్, రథకృష్ణ మదన్‌మోహన్, భాస్కర్, బర్ల రాజు, యాకయ్య, హైమా యాగలక్ష్మి, స్వరూప, ఉపేంద్ర, లక్ష్మి సుజాత, రాధిక, కళ, సబిత, లచ్చమ్మ, సూరమ్మ, రామ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు: మండలకేంద్రం వేలేరులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీల సిబ్బంది సోమవారం సమ్మె చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 18 రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే జీపికార్మికులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు రూ.పదిలక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల రమేశ్, ఉపాధ్యక్షులు మ్యాక వెంకటేశ్ , గౌరవ అధ్యక్షులు చింతల సాంబయ్య, కార్యదర్శి ఏనుట్ల వీరన్న , గ్రామాల పారిశుధ్య సిబ్బంది, కారోబార్లు పాల్గొన్నారు.

ఐనవోలు: తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం జేఏసీ ఐనవోలు మండల అధ్యక్షులు కొత్తూరి బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మె సోమవారం19వ రోజుకు చేరుకుంది. రైతు సంఘం ఐకెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, సర్పంచ్ బండి పర్వతాలు సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు 19 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు రైతు సంఘం ఐకేఎస్ వారి సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో బర్ల వరలక్ష్మి, మాదాసి కొమరమ్మ, రడపాక కొమరమ్మ, ఇల్లందుల రమ, కొత్తూరు మణెమ్మలు పాల్గొన్నారు.

నర్సంపేట: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట శిబిరాన్ని సందర్శించి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ 19 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తూండగా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం అన్యాయమన్నారు. కార్మికులవి గొంతెమ్మ కోరికలు కాదని కనీస వేతనాలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే డిమాండ్‌లను పరిష్కరించాలని లేకపోతే కార్మికులు సమ్మె మరింత ఉధృతంగా చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈసమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని కార్మికుల పక్షాన ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల జేఏసీ అధ్యక్షులు పున్నం ఆనంద్, ప్రధాన కార్యదర్శి శనిగరం రాజేశ్వర్, సభ్యులు ఎండి. యాకూబ్ పాషా, కృష్ణ, శ్రీనివాస్, రమేష్, కోటి శ్రీనివాస్, సున్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నడికుడ: మండల కేంద్రంలో జీపి కార్మికుల సమ్మె 19వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్మికులందరూ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉరితాడుతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు పర్శ భాస్కర్, ఉపాధ్యక్షులు భోగం రమేష్, కార్యదర్శి మామిళ్ళ రమేష్, సహకారదర్శి శంకర్, కోశాధికారి నాగరాజు, వినయ్ కుమార్ అన్ని గ్రామాల కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

హసన్‌పర్తి: మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని నిరసిస్తూ హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గత 19 రోజులుగా గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు జీఓ 51ని రద్దు చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కోరుతూ మంత్రి చిత్రపటానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతల్ల సదానందం మాట్లాడుతూ పర్పస్ వర్కర్ విధానం తొలగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శిగా నియమించాలన్నారు. సిబ్బంది అందరికి ప్రభుత్వ గ్రాంట్ ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేసేవారు దళితులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలవారు నిరుపేదలు అందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి కేటీఆర్ చిత్రపటానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి తగరం శివ, హసన్‌పర్తి మండల అధ్యక్షులు బండి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కముడి నరేష్, ఉపాధ్యక్షులు కుకట్ల కుమార్, రేణుక, సునీత, రమేష్, రవీందర్, ప్రభాకర్, కొమురయ్య, ప్రవీణ్, శ్రీధర్, గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.

అనాథల ఆత్మ బంధువు కేటీఆర్

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

అనాథల ఆత్మ బంధువు కేటీఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం ఐటి పురపాల శాఖ మాత్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని కరుణాపురం గ్రామంలోని కరుణాలయం, తాటకాయల గ్రామాలలో వృద్ధులు, అనాథ పిల్లలతో కలిసి కేటీఆర్ బర్త్‌డే కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఐటి ఎగుమతులలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనదైన శైలిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రిగా కేటీఆర్ నిలవాలని ఈసందర్భంగా కోరారు.ఆయనకు మంచి ఆయురారోగ్యాలతో పాటు అష్టఐశ్వర్యాలు, మంచి ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈకార్యక్రమంలో విచారణ ఫాదర్ సుధాకర్, సర్పంచ్‌లు పెసర రమేష్, కలకోట అనిల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగిల రాజు, నాయకులు బైరపాక బాలస్వామి, మైస ఏలియా, కురుసపల్లి భిక్షపతి, రాజారపు సుమన్, శిక రవి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వృద్ధులు, అనాథలు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికరంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కెటిఆర్‌ది



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చల్లధర్మ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పారిశ్రామిక రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఐటీ రంగంలో పెట్టుబడులను తీసుకొచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపుతూ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవడమే కాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సైతం అమలుపరుస్తుండడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత-రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, పట్టణఅధ్యక్షుడు పులి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మున్సి పల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణలు పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్‌కు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మగోని స్వామినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందం రెడ్డి, రైతుబంధు మం డల కోఆర్డినేటర్ అల్లమనేని మోహన్‌రావు, కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలెక్టరేట్ లోని టీఎన్‌జీఓస్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్‌ను కలిసి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించవలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తా మన్నారు. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయించుటకు టీఎన్జీవో కేంద్ర సంఘం కృషి చేస్తుందని అదే విధంగా సమాన పనికి సమాన వేతనం లభించేలా, మహిళా ఉద్యోగినులకు సంబంధించి మెటర్నిటీ లీవ్ కూడా ఇప్పించుటకు కృషి చేస్తామని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కొరకు తప్పనిసరిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. వారికి ఏసమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా బాధ్యులు కుసుమ సూర్యకిరణ్, వెంకటేష్, మహేష్, ప్రేమ్‌కుమార్, సురేష్, రమ్య, వినయ్, శాంత, శ్రీధర్, తిరుపతిలతో పాటు జిల్లా టీఎన్జీవో బాధ్యులు శ్రీనివాస్, రాజమౌళి, రాజేష్ ఖన్నా, రాజీవ్, భరత్, ప్రణయ్, ఉదయ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తుల పథకం పారదర్శకంగా అమలు చేయాలి

రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య.



నవతెలంగాణ-తొర్రూరు

బీసీ కుల వృత్తి దారులకు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహకార పథకం పారదర్శకంగా అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్ చేశారు. సోమవారం రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కొండూరు శశాంకకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పున్నం సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి కులవృత్తిదారుల సహకార ఆర్థిక పథకం పారదర్శకంగా అమలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టి, రజక వృత్తిదారులకు ప్రత్యేక స్థానం కల్పించాలని ఆయనకోరారు. రజకులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని, కులవృత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి పూటగడవని పరిస్థితుల్లో రజకులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి బీసీ కులవత్తిదారులకు అందజేసే సహకార ఆర్థిక పథకంలో ప్రత్యేక స్థానం కల్పించి రజక వృత్తిదారులను ఆదుకోవాలన్నారు. వినతి పత్రం తీసుకున్న కలెక్టర్ స్పందించి మీ వినతిని ప్రభుత్వానికి చేరవేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వరిపెల్లి పూర్ణ, జిల్లా సహాయ కార్యదర్శి పొడగంటి శేఖర్, జిల్లా నాయకులు నిమ్మల సోమయ్య, దుగ్గి రవి, చింతల రాజు, సందీప్, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మొక్కను నాటిన కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

హరితహారం 9వ విడతలో భాగంగా సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ ఆవరణలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం మొక్కను నాటారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమాదేవి మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ప్రసన్న రాణి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, మున్సిపల్ డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

సరిపడా వైద్య సిబ్బందిని నియమించాలి - పీహెచ్‌సీ ఎదుట ధర్నా



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పివైఎల్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి వైద్య అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పీవైఎల్ మండల అధ్యక్షుడు గుడెబోయిన రమేష్ అధ్యక్ష వహించగా జిల్లా కార్యదర్శి గణేష్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ సరైన వైద్యసదుపాయం అందడం లేదని, మందుల కొరత, వైద్య సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కూడా ఉందని ఆయన అన్నారు. వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నదని, ప్రతి సంవత్సరం ఈ విధమైన సమస్యలే ఎదుర్కొంటున్నప్పటికీ అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే సీజనల్ వ్యాధులకు మందుల కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా డాక్టర్స్ మరియు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని వాతావరణ మార్పుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు అయినటువంటి కలరా, టైఫాయిడ్,డెంగ్యూ,మలేరియా వ్యాధులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని, అలాగే వ్యవసాయ పనులు ప్రారంభ దృష్ట్యా పాము,తేలుకాటులకు సరైన మందులు అందుబాటులో ఉంచి, తగు డాక్టర్స్‌ని సిబ్బందిని అప్రమత్తం చేయాలని లేకుంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు గుడెబోయిన రమేష్, పడిగె సురేష్, నాయకులు రాజు, శోభన్, వెంకటేష్, షికేష్ పిడిఎస్‌యు జిల్లా నాయకులు అజ్మీరా రాజు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని పలువురి పార్థివ దేహాలకు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.మండలంలోని కోత్తపేటగ్రామ పంచాయితి కోమరంభీం కాలనీకి చెందిన వృద్ధురాలు ఇరప బుచ్చమ్మ వృద్ధాప్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గంధంపల్లి గ్రామంకు చెందిన అనంగి నర్సమ్మ మరణించగా వారి పార్థివ దేహనికి పూల మాల వేసినివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మీ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు చాట్ల సంపత్, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, నాయకులు భాధవత్ శివాజీ, పంతులు నాయక్, గంగావత్ రవి, ఇల్లందు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ధన్ సింగ్, బానోత్ శ్రీను, భుక్యా వీరన్న, వెంకన్న, సారయ్య వెంకటేశ్వర్లు, రమణ, శీను, రాంబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి





నవతెలంగాణ-తొర్రూరు

మణిపూర్ మతోన్మాద మారణకాండ అత్యంత దారుణమని, అక్కడ అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ బోర్డు కమిషన్ సభ్యులు తమెర విశ్వేశ్వర రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోకులు డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూర్ మండలంలో గాంధీ సెంటర్లో సిపిఐ, సిపిఎం మండల కమిటీల ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న మతోన్మాద హింసకాండకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం,రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్‌లు హాజరై మాట్లాడుతూ మణిపూర్‌లో మూడు నెలలుగా భయానక మారణ హెూమం జరుగుతున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధాని మోడీ ఈ విషయంపై మాట్లాడకపోవడం దారుణం అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వాక్యానించడంతో ప్రధాని ముసలి కన్నీరు కారుస్తూ నేరస్తులను కఠినంగా శిక్షిస్తామన్న మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి తప్ప చర్యలు మాత్రం శూన్యమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి మహిళాగా ఉన్న రాష్ట్రపతి కూడా ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమనివారు ఆవేదన వ్యక్తం చేశారు. గత79రోజులుగా గిరిజన మహిళలపై అత్యంత క్రూరంగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతా ఉంటే ప్రధాని మోడీ మౌనం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని అక్కడ ఉన్న ప్ర భుత్వాన్ని రద్దుచేసి, దానికి కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ దమన కాండను వెంటనే నిలిపివేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని వామపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, సిపిఐ నాయకులు బంధు మహేందర్, గణపురం లక్ష్మణ్, జమ్మల శ్రీను, దొనక దర్గయ్య, మంగళపల్లి మల్లయ్య, ప్రభాకర్, కోటగిరి కాంతం, నారాయణ, ఎర్ర వెంకన్న, మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు బొల్లం మమత, అఫ్జల్‌బీ, భారతమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో

గూడూరు : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై గూడూరు మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. మాల మహానాడు మండల అధ్యక్షులు చిదురు హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర నాయకులు తవ్వల జైపాల్, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన జరిగి సుమారు మూడు నెలలు అయినా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.నిందితులను తక్షణమే గుర్తించి ఉరి శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఈ వరుస ఘటనలకు బాధ్యత వహిస్తూ తక్షణమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల సైదులు, గుమ్మడి సుధాకర్,బత్తుల యాదగిరి,బొబ్బిలి శీను, స్వామి, మధు, సంపత్, కొట్టెం శీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ ఘటనను ఖండిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

గార్ల : మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలల నుంచి జరుగుతున్న హింస కాండను కట్టడి చేయడంలో మణిపూర్ రాష్ట్రంతో పాటు, కేంద్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు అన్నారు. మణిపూర్‌లో ఆదివాసి ప్రజలు, మహిళలపై హింసాత్మక చర్యలు, హత్యలు, హత్యాచారాలు ఖండిస్తూ ఏఐకేఎంఎస్, పివైఎల్, పిడిఎస్‌యు మండల కమిటీల ఆధ్వర్యంలో స్దానిక చాపల మార్కెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా జి.సక్రు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసుకోకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని మండిపడ్డారు. ఆదివాసి మహిళల వస్త్రాలను తొలగించి నగ్నంగా ఊరేగించడం సిగ్గు మాలిన చర్య అన్నారు. మణిపూర్‌లో ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పాలని హత్యలు హత్యాచారాలను అరికట్టి మహిళలను హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా సంఘాల నాయకులు మనోహర్,మానియా, బి.దేవేందర్, బి మంగీలాల్, తేజ బాబు,ఐ శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతుల అందోళన

6 నెలలుగా ఎదురు చూపులు



నవతెలంగాణ-గార్ల

పంట కాలం సమీపిస్తుండటంతో వ్యవసాయ భూముల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతులు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు. మండలంలోని వేద నాయకపురం గ్రామానికి చెందిన పేద, సన్నకారు రైతులు నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను చూపిస్తూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అ ప్రాంతానికి చెందిన రైతులు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా అందించే కరెంటు ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడం జరిగిందని దీంతో రైతుల కొంత ఎమౌంట్ వేసుకొని డీడీలు చెల్లించి నూతనంగా విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్‌ను తీసుక వచ్చినప్పటికీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత ఆరునెలల క్రితం వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా చేసే 25 కెవి ట్రాన్స్ ఫార్మర్ అధిక లోడ్ వలన కాలి పోవడం జరిగిందని దీంతో రైతులు డిడిలు చెల్లించి నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ తెచ్చి 6 నెలలు గడుస్తుందని ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి పంట పొలాలకు విద్యుత్ సరఫరాను అందించాలని విద్యుత్ అధికారులకు చెప్పగా కుంటి సాకులు చెప్పుతున్నారని అందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పంటకాలం వచ్చిందని పంట పొలాలకు సాగునీరు లేకుంటే పంటలు పండించుకునే పరిస్థితి ఉండదని వాపోయారు. పంట భూములకు సాగునీరు అందించేందుకు విద్యుత్ అధికారులు దృష్టి సారించి నూతనంగా తీసుక వచ్చిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ గ్రామంలో నిరుపయోగంగా ఉందని తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

ఈ విషయమై విద్యుత్ ఎఈ మహేందర్ బాబును వివరణ కోరగా డిడిలు చెల్లించినప్పుడే స్తంభాలు ఏర్పాటు చేశామని, మెటీరియల్‌కు ఆలస్యంగా డిడిలు చెల్లించటంతో మెటీరియల్ ఆలస్యంగా రావడం జరిగిందని ఈలోగా సమీపంలో ఉన్న చెరువు నీటితో నిండిపోవడంతో వాహనాలు వెళ్ల లేని పరిస్థితి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సైగా జే.నాగరాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా జె.నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ కొడకండ్ల మండలానికి బదిలీ కావడంతో వరంగల్ ఇంతేజార్ గంజ్ ఎస్సైగా ఉన్న జె.నాగరాజు ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ఫిర్యాదులపై వెంటనే చర్యలు : ఎస్పీ శరత్చంద్ర పవర్

నవతెలంగాణ-మహబూబాబాద్



బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులనుఎస్పీ ఆదేశించారు.బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని బరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు.

26న మానుకోటలో జాబ్ మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధి, శిక్షణ శాఖ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ వరంగల్ కంపెనీ నందు లిలోన్ ఆఫీసర్గా పనిచేయుటకు ఇంటర్ ఆపైన విద్యార్హతగా కలిగిన అభ్యర్థుల (పురుషులకు మాత్రమే)కు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో గల25 గదిలో ఉన్న ఉపాధి అధికారి జిల్లా కార్యాలయంలో జాబ్మేళా నిర్వహించాన్నట్లు జిల్లా ఉపాధి అధికారిని బి.నిర్మల నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు పైన తెలిపిన అడ్రస్ నందు జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరినారు. మరిన్ని వివరాలకు సంస్థ హెచ్ఆర్ చైతన్య 8520055375 ఫోన్ నెంబర్లో సంప్రదించగలరని తెలిపారు.

పే స్కేల్ జీఓ విడుదలపై వీఆర్ఏల హర్షం

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్



రాష్ట్ర ప్రభుత్వం చేసిన వీఆర్ఏ పే స్కేల్ జీఓ విడుదలపై వీఆర్ఏల సంఘం హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్కు ప్రతీ వీఆర్ఏ కుటుంబం ఋణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు జయరాజు, శ్రీనివాస్, ఎలిశాల రాము, రమ్యజ్యోతి, అనిల్, రాజ్ కుమార్, రాజు, వెంకట్రాజం, శివ, అశోక్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన విద్య అందించాలి : డిఈఓ రాము

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి రాము ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఏకశిలా బిఈడి కళాశాలలో జిల్లా స్థాయి ఎఫ్ఎల్ అండ్ ట్రైనింగ్లను డిఇఓ ప్రారంభించారు. జనగామ జిల్లాలోని 12 మండలాల నుండి సబ్జెక్టుకు ఇద్దరు చొప్పున మొత్తం 72 మంది రిసోర్స్ పర్సన్ ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రాథమిక ఉపాధ్యాయులకు అందించనున్న మాడల్ పాఠ్యప్రణాళికలను, విద్యార్థులకు ఉపయోగపడే వర్క్ బుక్కులను ఆవిష్కరించారు. తదనంతరం వారు శిక్షణకు హాజరైన రిసోర్స్ పర్సన్లను ఉద్దేశించి మాట్లాడారు.జిల్లా స్థాయిలో మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్లు చురుకుగా పాల్గొని అన్ని విషయాలను అవగతం చేసుకొని తదనంతరం మండల స్థాయి శిక్షణలో ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణను అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యప్రణాళికలు వరకు బుక్కులను ప్రాథమిక పాఠశాలలో ఉపయోగించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆకాంక్షించారు. ఇట్టి శిక్షణా తరగతులకు కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున్, సిఎంఓ బి.నరసింహారావు,రిసోర్స్ పర్సన్స్ కోటయ్య, కుమారస్వామి, నరేందర్, అనిల్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అడ్వైజర్ కమిటీ చైర్మన్గా రవికుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్టి విభాగం అడ్వైజరీ చైర్మన్గా బోడ రవికుమార్ను నియమిస్తూ కాంగ్రెస్ అనుబంధం ఎస్టీ విభాగం అడ్వైజర్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ తేజావతు బెల్లయ్యనాయక్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్లో నియామక పత్రాలను తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్యరావు టాక్రే అందజేశారు. మహబూబాబాద్కు చెందిన బోడ రవికుమార్ గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. గిరిజన సమస్యల పరిష్కారం కోసం వివిధ పోరాటాల్లో పాల్గొన్నారు. తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ముల్లంగి ప్రతాపరెడ్డి, గుగులోతు వెంకట్కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని కలిసిన పీసీసీ సభ్యులు సాంబయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్యాంపెనింగ్ కమిటీ కో-చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సోమవారం దొమ్మాటి సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే, శాలువాతో సన్మానించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ వ్యవహారాల గురించి చర్చించారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యతో పాటు జనగామ జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, పోరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీ కార్మికులను అడ్డుకున్న జీపీ కార్మికులు

నవతెలంగాణ-గార్ల



గ్రామపంచాయతీలలో అరకొర వేతనాలతో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు మండల నాయకులు యం.గిరిప్రసాద్, జీపి కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు బి.అప్పిరెడ్డిలు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో జేఏసీ పిలుపులో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది.భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కార్మికులు అందోళన నిర్వహిస్తున్న సమయంలో మేజర్ గ్రామ పంచాయతీ అధ్వర్యంలో పోటీ కార్మికులను పెట్టి సబ్ స్టేషను సమీపంలో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారనే సమాచారం అందుకున్న జిపి కార్మికులు పనులను అడ్డుకున్నారు. చెత్త సేకరిస్తున్న ట్రాక్టరుకు అడ్డంగా బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. సమ్మె పరిష్కారం అయ్యేంతవరకూ జిపి కార్మికులకు సహకరించాలని అధికారులను కోరారు. సమాచారం అందుకున్న డిఎల్పిఓ గంగాభవాని అందోళన కారులతో మాట్లాడినా కార్మికులు నిరసన కొనసాగించగా పోటి కార్మికులను అక్కడ నుండి పంపించడంతో అందోళన విరమించారు. కొద్దిసేపు సమ్మె కార్మికులకు, అధికారులకు వాగ్వివాదం చోటు చేసుకొనగా ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో ఎస్సై బానోత్ వెంకన్న,ఎంపిడివో రవీందర్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపివో రజినిలు అందోళన కారులతో మాట్లాడి శాంతింపజేశారు. ఈ అందోళనలో పి.దాస్, దస్తగిరి, పి.రమేష్,కార్మికులు శ్రీను, బాలకృష్ణ, నరేష్, రాంబాబు, కిషన్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రశాంత్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల నియంత్రణ కోసం జిల్లాలోని 16 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు నిర్వహించడం, అత్యవసరమని మందుల పంపిణీ, మెడికల్ కిట్ ఇవ్వడం జరుగుతుందని, ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రత్యేక బృందాలు ఇంటింటికి జ్వరం సర్వే నిర్వహించి పరీక్షలు చేయడం ద్వారా జిల్లాలో జ్వరాలు ఇతర వ్యాధులను నియంత్రించేందుకు పటిష్టంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు, ఆశ, ఏఎన్ఎం ప్రత్యేక బృందాలు 441 ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని, ఇప్పటివరకు 47,141 ఇళ్లలో సర్వే చేయగా 933 జ్వరాల బారిన పడిన వారిని గుర్తించమని,వారికి తగిన జాగ్రత్తలు సూచనలు ఇస్తూ మందులు మెడికల్ కిట్స్ పంపిణీ చేశామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా దోమల పెరుగుదలను అరికట్టడం కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆర్డిటి కిట్స్ సప్లై చేశామని, జిల్లాలో జ్వరంతో బాధపడుతున్న వారిని రక్త పరీక్షల నిమిత్తం తెలంగాణ హబ్కు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసి వైద్య పరీక్షలు ప్రత్యేక బృందాల నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా కృషి

చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం సమావేశం మందిరంలో జరిగింది. తొలుత రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 18 అంశాలపై సుదీర్ఘంగా చర్చ నిర్వహించారు. గత సమావేశంలోని అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి సరస్వతి, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి చైర్మన్ మాట్లాడుతూ బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, నల్లాల భాయ్ నుండి వాటర్ ట్యాంక్ వరకు 50 లక్షల వ్యయంతో వాటర్ పైప్లైన్ నిర్మాణానికి కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపిందన్నారు. ఫాగింగ్ మిషన్ కొనుగోలు, తొర్రూరు పెద్ద చెరువు కట్ట మరమ్మతుకు లక్ష రూపాయలు, సిమెంట్ పైపులు కొనుగోలు, మైనర్ రిపేర్లకు ప్రతి వార్డులో 50 వేల రూపాయలు ఖర్చు చేయుట, నర్సరీలకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణంనకు 10 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. అధ్యక్షుడి అనుమతితో కౌన్సిలర్లు ఇచ్చిన సూచన మేరకు అదనంగా మరో పది అంశాల మీద ఏకగ్రీవంగా తీర్మానం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఏఈ రంజిత్, ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా, సంగీత రవి, పేర్ల యమునా, జంప సునీత, జై సింగ్,నర్కుటీ గజానంద్, చగిలేలా అలివేలు నాగరాజు, దొంగరి రేవతి శంకర్, కర్నె నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల అనిల్ మాధవి, కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత నరసయ్య, జలీల్, కుర్ర కవిత శ్రీనివాస్, జలగం శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు, పుర పాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్న కాంగ్రెస్ : సోమేశ్వర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ సముచిత ప్రాధాన్యం కల్పించేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని మాజీ టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్ రావు తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు టిపిసిసి ఎన్నికల కమిటీ సమావేశమై బీసీలకు అత్యధిక అసెంబ్లీ స్థానాలు కేటాయించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఒక్కో పార్లమెంటు సెగ్మెంట్లో రెండు అసెంబ్లీ స్థానాల్లో బీసీ అభ్యర్థులకు పార్టీ అవకాశం కల్పించడం హర్షనీయమని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక వాటా కలిగిన బీసీలను అసెంబ్లీ , పార్లమెంట్ స్థానాల కేటాయింపులో అన్ని పార్టీలు మోసగించాయని, కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని గుర్తు చేశారు. త్వరలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీల కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలుపనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, నాయకులు మాచర్ల శ్రీనివాస్,నలమాస సమ్మయ్య, దేవేందర్ రాజు,బోలగాని శ్రీనివాస్ వీర బాబు,జూకంటి వెంకన్న, బచ్చలి లక్ష్మణ్, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

చిత్తశుద్ధి లేని బీఅర్ఎస్

నవతెలంగాణ-నర్మెట్ట

చిత్తశుద్ధి లేని బీఅర్ఎస్ ప్రభుత్వమని కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు బుర్రనరేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటలో అన్నారు. ఈ సంధ్బంగా అయన మాట్లాడుతు మండలంలోని మచ్చుపహడ్ గ్రామ పంచాయతీలో గత కాంగ్రేస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందింది. గత కాంగ్రేస్ పార్టీ ఉన్నా రోజుల్లో జరిగిన అభివృద్ధి తప్ప ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమి జరుగలేదు. పేదప్రజల జీవితంలో ఆనందం నింపిన ఘనత కాంగ్రేస్ పార్టీది, కానీ బీఅర్ఎస్ ప్రభుత్వం మచ్చుపహడ్ గ్రామంలో ఎన్ని ఇల్లులు నిర్మించారో సమాధానం చెప్పాలని అన్నారు. అభివృద్ధి చేయకుండా మా కాంగ్రేస్ పార్టీ పై విమర్శలు చేయడం సిగ్గు చేటని, మీకు చిత్తశుద్ధి ఉంటే మా నాయకులపై విమర్శలు చేయడం మానేసి మీరు చేసిన పనులు ఏమిటో చూపించి ఓట్లు అడగాలని సవాల్ చేశారు.

'సఖి' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న ఐదు రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కేస్ వర్కర్ హరిత అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా హరిత పాల్గొని మాట్లాడారు. సఖి కేంద్రంలో మహిళలకు వైద్య, న్యాయ, పోలీసు, కౌన్సిలింగ్ సహాయం తో పాటు, తాత్కాలిక వసతి అందజేయబడుతుందని తెలిపారు. గహహింస చట్టం గురించి మహిళలకు వివరించారు. చట్టాలను ప్రతి ఒక మహిళ వినియోగించుకోవాలని, బాధిత మహిళలు ఎవరైనా సఖి సెంటర్ వద్ద తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో 181 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ వినీల, వివో, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ముమ్మురంగా పారిశుధ్య పనులు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగుకాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సోమవారం సర్పంచ్ కందగట్ల రవి పర్యవేక్షణలో మల్టీపర్పస్ సిబ్బంది శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలను, ముళ్ళ పొదలను తొలగించినట్లు తెలిపారు. మురికి కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల నీరు నిలిచి దోమలు ప్రభలి కాలనీవాసుల అనారోగ్య బారిన పడుతున్నారని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాల్వలను శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

మణిపూర్ హింసకు ప్రధాని మోదీ బాధ్యత వహించాలి







నవతెలంగాణ-హన్మకొండ

మణిపూర్ లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడి బాధ్యత వహించాలని కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. సోమవారం మణిపూర్ ఘటనకు నిరసనగా హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత తొమ్మిది సంవత్సరాలలో క్రిస్టియన్లు. ముస్లింలు. దళితులు. గిరిజనులపై అనేక విధాలుగా దాడులు. అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో గత 79 రోజులుగా అనేక హింసాత్మక సంఘటనలు జరుగుతున్న కేంద్రం, వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కుకివర్గాల మధ్య రిజర్వేషన్ల సమస్యను సృష్టించి మెజార్టీ వర్గమైన మైనార్టీలకు రక్షణ కల్పిస్తూ మైనార్టీవర్గమైన కుకిలపై దారుణమైన హింసకాండకు పాల్పడుతోందని. మే 4న ఇద్దరు మహిళలపై జరిగిన ఘోరఅత్యాచారం. నగ్నంగా ఊరేగింపు లాంటి అమానవీయ విషయాలు బయట ప్రపంచానికి తెలియకుండా అక్కడి ప్రభుత్వం ఇంటర్నెట్‌సేవలను నిలిపివేసిందని. దీనిని బట్టి దోషులకు అక్కడి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని వెంటనే అక్కడి ప్రభుత్వాన్ని భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపిపాలనలో దళిత గిరిజనులపై దాడులు తిరుగుతున్నాయని. గుర్రాలపై వెళ్లినా, చెప్పులు వేసుకున్నా. చెప్పులను నాకిస్తూ. మనుషులపై మూత్రం పోస్తూ బీజేపీ దాని మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ సభ్యులు ఆనందం చెందుతున్నా రని. ప్రజాస్వామ్యంలో ఆటవికస్వామ్యం రాజ్యమేలుతోందని ఇన్ని ఘటనలు జరుగుతున్న ప్రధానమంత్రి నోరు మెదపకపోవడం ఆర్ఎస్ఎస్ చేతిలో కీలుబొమ్మా అని రుజువైందని తక్షణమే ప్రధాని మోడీ బాధ్యత వహించి అల్లర్లను ఆపివేయించాలని బాధితులకు రక్షణ కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలను మేధావులను అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య. ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్. కనకం కావ్య శ్రీ జిల్లా నాయకులు రేణు కుంట్ల చందర్. జడ రమేష్, సంపత్, బోట్ల సారంగం, శ్రీకాంత్, బోట్ల కుమార్, తాళ్ల అరుణ కటుకూరి మేరి, జన్ను బాబు, బాష్పాక సురేష్, కనకం రాజేందర్, జోగు దుర్గా, రమ, విజయ, జ్యోతి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మణిపూర్ దుర్ఘటనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటలో మణిపూర్ దుర్ఘటనను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ, దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో గిరిజన మహిళలను అర్ధనగ్నంగా ఉరేగించి అత్యాచారం చేసి చంపిన, దుండగులను గుర్తించి శిక్షించడంలో విఫలమైన ఘటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు. ప్రపంచ దేశాలలో అగ్రరాజ్యమైన అమెరికా సైతం ఖండిస్తుందన్నారు. మణిపూర్‌లో మహిళలపై తీవ్రంగా దాడిచేసి అర్ధనగ్న ప్రదర్శనతో ఊరేగింపు చేసిన సంఘటనను ముక్త కంఠంతో దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాధులు తీవ్రంగా ఖండింస్తూన్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పరిపాలనలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ విధ్వంసాలు చేస్తూ రెచ్చగొడుతూ దాడులు చేస్తున్నాయన్నారు. దళిత, గిరిజన, ఆదివాసీ మహిళలపై అత్యాచారాలు, బీజేపీ ప్రభుత్వ పాలనలో పెరుగుతున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

మణిపూర్‌లో మహిళలపై దాడి చేసి, అర్ధ నగ్న ప్రదర్శన చేయడం యావత్తు ప్రపంచ సమాజం సిగ్గుతో తలదించుకునేలా చేసిందని ఈ ఘటన జరిగినప్పటి నుంచి భారత ప్రధాని, హోం మంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఉపయోగించుకొని పదవులు పొందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో, భారత పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఈ విషయం గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడులు, విద్వేషాలు సష్టిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్ర, రాష్ట్రాలలో గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపతి మల్లేషం, గ్రామ గౌరవ అధ్యక్షుడు శ్రీపతి జంపయ్య, 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక ఆశోక్, ప్రధాన కార్యదర్శి చుంచు సత్యం, బిసి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.చేరాలు, డీబీఎఫ్ నాయకులు చుంచు రాజు, క్రాంతి, రవి, కొమరయ్య, ఎల్లయ్య, జ్ఞానేశ్వర్, బన్, పూర్ణ, శ్రీనివాస్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దుర్ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

నర్సంపేట : మణిపూర్ దుర్ఘటనకు పాల్పడిన నిందులను కఠినంగా శిక్షించాలని, శాంతియుత వాతావరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాడలని డిమాండ్ చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. వివిధ సంఘాలు, ప్రముఖుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి మెయిన్ రోడ్ మీదగా తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ చేపట్టారు. మణిపూర్ బాధితులకు న్యాయం చేయాలని శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక కన్వీనర్ డాక్టర్ గుండాల మదన్, వైద్యులు డాక్టర్ ఉదయ్ సింగ్, ఐఎంఏ నాయకులు డాక్టర్ వీఎం.జయుడు, తెలంగాణ విద్యావంతుల వేది క రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, జీజుల సాగర్, డేగల శ్రీనివాస్ ముదిరాజ్, నంగారాబేరి నాయకులు వాసు నాయక్, జగన్ నాయక్, జేతురాం, సుభాష్, కొర్ర రమేష్, గ్యాదరీ బుచ్చయ్య, డేనియల్ పాల్, అనూష, రమ, బిర్రు సాగర్, వంటేరు రాములు, రమేష్, వినయ్ స్వేరో, శ్రీకాంత్ స్వేరో, రాము స్వేరో, బాణాల రమేష్, పాడిశాల స్వామి, రాకేష్ స్వేరో నరసింహ, పెండెం భాస్కర్, బిక్షపతి, మాదాసి సదానందం సార్',ధనుసరి అంజయ్య, ఇరుపస్వామి, పొనక విజయ్, పెనక రామస్వామ, సువర్ణపాక పాపారావు, ఏనుగు నారాయణ, పెనక వీరస్వామి, లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకులు రవికుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు జావీద్, పిట్టల సురేందర్, ఈశ్వరెడ్డి, కే.చందర్, ఎండీ.రాయబోసు, రఘుపతి పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌కు రెడ్ అలర్ట్...

నవతెలంగాణ-వరంగల్

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ మంగళవారం 80 నుండి 100 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు సూచన. 30 నుండి 50 కి.మీ. ఈదురు గాలులతో కూడిన భారీ వర్ష సూచన.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-నెక్కొండ

సూరిపెల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ బొల్లెబోయిన రాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ ఎం ఎల్ఏ దొంతి మాధవరెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి బొల్లెబోయిన రాజు కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఏ శక్తి అపలేదని, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని,వచ్చే ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు సైనికుల్లా కష్ట పడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాలు

నవతెలంగాణ-నడికూడ

పిఆర్టియు నడికూడ మండలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ ఆదేశాను సారంగా పిఆర్టియు సభ్యత్వనమోదు వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోనీ ఉపాధ్యాయులందరినీ పిఆర్ టియు సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంఠాత్మకూర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పిఆర్‌టియు ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, త్వరలో పిఆర్సి కమిటీని వేయించి, ఐఆర్ ఇప్పించే విధంగా రాష్ట్రశాఖ కృషి చేస్తుందన్నారు.మండలంలోని ఉన్నత పాఠశాల కంటాత్మకూర్ ఉన్నత పాఠశాల కౌకొండ, నార్లాపూర్, నడికూడ, వరి కోల్, రాయపర్తి ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గౌరిశెట్టి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అచ్చ సుదర్శన్, అసోసియేట్ అధ్యక్షులు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న, జిల్లా కార్యదర్శి రాజ్ మహమ్మద్, పరకాల మండల అధ్యక్షులు మొడెం రాజేందర్ బాబు, ప్రధాన కార్యదర్శి గోళ్ల రాజకుమార్, పిన్నింటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టీయూ టిఎస్ సభ్యత్వ నమోదు

వేలేరు : పిఆర్టీయూ టిఎస్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు సభ్యత్వ నమోదు వారోత్సవాలలో బాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పిఆర్టీయూ టిఎస్ వేలేరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి రవిందర్ రెడ్డి , యెర్ర తిరుపతిల ఆద్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ఉపాధ్యాయులకు సభ్యత్వం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు ఏ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు హున్యానాయక్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అద్యక్షులు ఆర్ భానుప్రసాద్ రెడ్డి, జెడ్పిహెచెస్ వేలేరు హెచ్ ఎం పి నాగకుమారి, ఉపాధ్యాయులు ఎం శ్రీను విద్యానంద్, ఎస్ వీరయ్య, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలని వినతి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కేంద్రం నిర్వహణలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, అధికారులు సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్, ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జరిగిన మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ఐకెపి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించగా నిర్వాహకులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై ధాన్యంలో కోత విధించి రైతుల కష్టాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. కొందరు రైతులకు నిర్వాహకులు వారి ఇండ్లకు పిలిచి డబ్బులు చెల్లించారని గుర్తు చేశారు.

అక్రమాలకు పాల్పడకుంటే బహిరంగ విచారణకు రావాలని నిర్వాహకులను ప్రశ్నించారు. ధాన్యంలో కోత విషయమై ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రం పై సమగ్ర విచారణ చేపట్టి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు.

గౌడ సంఘాల జేఏసీ చైర్మన్‌గా బైరి రవికృష్ణ గౌడ్

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ గా బైరి రవికష్ణ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా వివిధ గౌడ సంఘాల సమన్వయ సమావేశం గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజుగౌడ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 10 రిజిస్టర్ గౌడ సంఘాల కమిటి సభ్యులు కలసి వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ గా హన్మకొండ కు చెందిన బైరి రవి కృష్ణగౌడ్‌ను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. తదనంతరం 10 గౌడ సంఘాలతో వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల జేఏసీ పూర్తి కమిటి ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పెద్ది వెంకట్‌నారాయణ, గౌరవ సలహా దారులు బూర విద్యాసాగర్, వడ్లకొండ వేణుగోపాల్, పోశాల పద్మ, తాళ్లపెల్లి రామస్వామి, తాళ్లపెల్లి జనార్ధన్, మొగిళ్ళ అశోక్, డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, పట్టాపురం ఏకాంతం, కన్వీనర్‌గా డాక్టర్ చిర్ర రాజు గౌడ్, వైస్ చైర్మన్లుగా గట్టు నరేష్, తీగల లక్ష్మణ్, గౌని సాంబయ్య, పంజాల రాజు, గడ్డం రాజు, బుర్ర కుమారస్వామి, ముంజల బిక్షపతి, ఆముదాలపల్లి మల్లేశం, నోముల సిద్దు, ఆనంతుల రమేష్, జనగాం వెంకటేశ్వర్లు, బొమ్మెర కుమారస్వామి గౌడ్, వేముల మహేందర్ గౌడ్, కార్యదర్శులుగా తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, పొన్నం బిక్షపతి గౌడ్, మాచర్ల రమేష్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్, తడక సుధాకర్ గౌడ్, బత్తని రాజకుమార్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, బుర్ర రాజమౌళి గౌడ్, తాళ్లపెల్లి శ్రీకాంత్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఇంటింటా ఇన్నోవేషన్‌ను ఎంతో దోహదం : డీఈవో



నవతెలంగాణ-హనుమకొండ

గ్రామీణ స్థాయిలో, సమాజంలో నిత్యజీవితంలో తలెత్తే సమస్యలకు సృజనాత్మకంగా పరిష్కారాలను చూపే ఆవిష్కర్తలను ప్రోత్సహించడానికి ఇంటింటా ఎన్నోవేటర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వారి ఆవిష్కరణలను సమాజానికి చేరువ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసి) కృషి చేస్తున్నదని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహమ్మద్ అబ్దుల్‌హై అన్నారు. సోమవారం తన కార్యాలయంలో టిఎస్ఐసి వారి ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ని జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి మరియు కార్యాలయ సూపరింటెంట్ శైలజ,జకీర్,సుమలత తదితరులతో ఆవిష్కరించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రదర్శించనున్న ఈ ఆవిష్కరణల నమోదుకు ఆగస్టు 5 తుది గడువు ఉన్నందున ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వారి పాఠశాలల లోని విద్యార్థుల, తల్లిదండ్రుల యొక్క ఆవిష్కరణలను మరియు తల్లిదండ్రుల సహకారంతో, ప్రజా ప్రతినిధులు ,యువజన సంఘాల ద్వారా ఈ కార్యక్రమం గురించి సమాజానికి తెలియజేసి ఆవిష్కర్తలను వారి యొక్క పేరు,ఫోన్ నంబర్, వయసు,వత్తి వివరాలు పూరించి ఆవిష్కరణకు సంబంధించిన రెండు నిమిషాల నిడివి గల వీడియోను,4 చిత్రాలను,తయారీ,ఉపయోగానికి సంబంధించిన 6 వాఖ్యాలు వ్రాసి 91006 78543 నంబర్కు వాట్సఅప్ ద్వారా పంపు నట్లు చూడాల్సిందిగా తెలియజేశారు.వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామి ని 9490112848 నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

రూ.1000 కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

ఆగస్టు ఒకటిన జరిగే ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ కేంద్ర కార్యాలయం ఇన్చార్జ్ దార సూరి అన్నారు. కాజీపేట మీడియా పాయింటు నందు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దార సూరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గుడిమల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న జరిగే ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవ పండుగను కార్మికులు ఘనంగా జరుపుకోవాలని, గత 23 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ సంక్షేమం కొరకు 1000 కోట్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని స్వరాష్ట్ర సాధనలో ఆటో డ్రైవర్ ఉద్యమం చేసే సమయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తో పాటు పలు శాఖల మంత్రులు ఎమ్మెల్యేలు ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదు అన్నారు, రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆటోనే జీవనాధారం చేసుకుని జీవిస్తున్నారు. కరోనా సమయంలో కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోయి, కుటుంబ పోషణ కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించి నిరుపేదలైన ఆటో డ్రైవర్ల సంక్షేమం కొరకు 1000 కోట్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అంజయ్య, రాజు, నవీన్ కుమార్, శ్రీకాంత్, ఆసిఫ్, శ్రీకాంత్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి

రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఉద్యోగ నేపథ్యం వర్ధన్నపేట నుండే ప్రారంభం అవడం, రాజకీయ జీవితం ఇక్కడి నుండే కావడం సంతోషంగా ఉందని రిటైర్డ్ ఐ.పి.ఎస్ అధికారి కే ఆర్ నాగరాజు అన్నారు. కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కొల్లపూర్లో జరుగు బహిరంగ సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా జాయిన్ అవుతున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుండి పది వేల మందితో ర్యాలీగా బహిరంగ సభకు బయల్దేరుతాం అని అన్నారు. పార్టీ ఎవ్వరికి టికెట్ ఇచ్చిన కార్యకర్తగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్‌లో జాయిన్ అవుతున్న అంటే ప్రజాదరణ ఎక్కువగా వస్తుంది అని అన్నారు. నేను అంబేద్కర్ వాదిని, ప్రజల కష్ట,నష్టాల్లో పాలుపంచుకుంటు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. బలమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్న నియోజకవర్గం వర్ధన్నపేటలో త్వరలో జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా ప్రతి కార్యకర్త కషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సుధీర్, పట్టణ అధ్యక్షుడు కుమారస్వామి, కొండేటి బాలకష్ణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, ఎర్ర ప్రేమ్రాజ్, చోటు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

లాయర్ శివప్రసాద్ మృతి తీరనిలోటు

నవతెలంగాణ-హనుమకొండ లీగల్



హనుమకొండ వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభని హనుమకొండ బార్ అసోసియేషన్ హా ల్లో హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వైశ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందమోహన్, హనుమకొండ బార్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డయాన్ శ్రీనివాస్, శ్యాంసుందర్‌లు ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో గుండె ఆపరేషన్ జరుగుతున్న సమయంలో హాస్పిటల్‌లో మరణించిన గూడూరు శివప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. హనుమకొండ బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సంతాప సభలో అధ్యక్షులు వైశ్యాంసుందర్ రెడ్డి, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లకుర్తి ఆనంద్ మోహన్‌లు మాట్లాడుతూ గూడూరు శివప్రసాద్ మృతి బాధాకరమని అందరితో కలివిడిగా తిరిగిన ఆయన మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. 2009లో న్యాయవాద వత్తిని ప్రారంభించిన శివ ప్రసాద్ కక్షిదారులకు న్యాయవాదులతో స్నేహ సంబంధాలు కలిగి ఉండేవాడని చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరితో కలిసి ఉన్న వ్యక్తి మరణించడం ఒక మంచి స్నేహితుని కోల్పోయామన్నారు.

న్యాయవాద వృత్తిలో ఉండే ఒత్తిళ్లను అధిగమించే విధంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ బార్ అసోసియేషన్స్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు సహోదరు రెడ్డి, అంబరీష్, జీ విద్యాసాగర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సోమేశ్వర్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఫలిత మివ్వని చిన్నతరహా పథకాలు

మరమ్మత్తు కోసం రైతుల ఎదురుచూపు

నవతెలంగాణ-చెన్నారావుపేట

సాగునీరు అందని ఆయకట్టు చివరి భూములకు ప్రాజెక్టుల, వాగుల వెనుక ఉండే ఆయకట్టుకు నీరు అందించి, అక్కడి రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో గత ప్రభుత్వం రాష్ట్ర నీటి పారుదల అభివద్ధి సంస్థ నాబార్డ్ వారి ఆర్థిక సాయంతో మున్నేరు వాగు ఎత్తిపోతల పథకం కింద రూ కోట్లల్లో గత పాలకులు ప్రతిష్టాత్మకంగా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన చిన్నతరహా ఎత్తిపోతల పథకాలు లక్ష్యాన్ని చేరుకోవడం లేదు, నిర్వహణ లోపాలు, మరమ్మత్తులో నిర్లక్ష్యంతో భూములు పాడవుతున్నాయి, మండల కేంద్రంలో మగ్దూంపురం, చెన్నారావుపేట, పాపయ్యపేట పరివాహక ప్రాంతాలలో పాటు నీరు అందుబాటులో ఉండే చెరువులు, వాగుల ఒడ్డున వందల పథకాలు ఉన్నాయి, కొన్నిటి మరమ్మతులకు నిధులు ఖర్చు చేస్తున్న పెద్దగా ఫలితం ఉండడం లేదు, మండలంలో మూడు చిన్న తరహా ఎత్తిపోతల పథకాలు ఉండగా వీటిలో ఏ ఒక్కటి పనిచేసే స్థితిలో లేకపోవడం గమనర్హం, వీటికింద వందల ఎకరాల ఆయకట్టు ఉంది, వాస్తవానికి వీటిలో ఒకటి నీరటికారులు పోద్బలంతో రైతుల పంటలు ఎండుతున్నాయని ఉద్దేశంతో చందాల ద్వారా మరమ్మత్తులు నిర్వహించి పూర్తి స్థాయిలో నీటిని అందిస్తున్నాయి, మిగిలినవి మరమ్మత్తులు చేసినప్పుడు మాత్రమే కొద్ది రోజులు పని చేస్తున్నాయి అనంతరం ఏవైనా లోపాలు వస్తే పథకం మొత్తం మూలకు చేరుతుంది, నిర్మాణ సమయంలో నాణ్యమైన సమగ్రని వినియోగించక పోవడం, పైపులైన్లను వేసినప్పుడు చూపిన నిర్లక్ష్యం కూడా మురారింపునకు కారణం అవుతుంది, ఒక్కో పథకం కు రూ కోట్లలో వెచ్చిస్తున్న పూర్తిస్థాయి ఫలితాలు రావడం లేదు, చివరి ఆయకట్టు ను కుదించి మామ అనిపిస్తున్నారు. దీంతో ఇప్పటికైనా పాలకులు మరమ్మత్తులు నిర్వహించి రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనులు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని వెస్ట్ సిటీ కాలనీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ ఆవల రాధికా రెడ్డి ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని అనంతరం కాలనీలో జరగవలసిన పలు అభివద్ధి పనుల కొరకు ఆరూరి రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ డెవలప్మెంట్ అధ్యక్షులు ఎల్లయ్య, కార్యదర్శి నతానియల్, సభ్యులు చంద్రయ్య రామ్మోహన్, దశరథం, సత్యనారాయణ, బాబా ఖాదర్ పాషా, విక్రమ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు సహకరించాలని ఎస్ఐకి వినతి

నవతెలంగాణ-శాయంపేట

డీజే నిర్వహణతో ఉపాధి పొందుతున్నామని, తమ జీవనాధారమైన డీజేలకు పోలీసు శాఖ సహకరించాలని ఆ సంఘం యూనియన్ నాయకులు ఎస్ఐకి విన్నవించుకున్నారు. శాయంపేట ఎస్సైగా ఇటీవల విధుల్లో చేరిన డి. దేవేందర్‌ను సోమవారం డీజేసంఘం మండల యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసి, తమ బాధలను విన్నవించుకున్నారు. ఉపాధి కోసమే డీజెల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఎస్సై దేవేందర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే డీజేలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందా ప్రశాంత్, మారపల్లి పీటర్, కమరుద్దీన్, ముక్కెర మస్తాన్, తాళ్లకుమారస్వామి, సాహెబ్అలీ,రాకేష్,సిద్దూ, కిరణ్, షఫీ పాల్గొన్నారు.

ఎస్ఐ, సిబ్బందిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

డీహెచ్‌పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్

నవతెలంగాణ-మట్టెవాడ

దళిత యువకుల్ని బట్టలూడదీసి పోలీసు పట్టాతో విపరీతంగా కొట్టి అసభ్య పదజాలంతో దూషిస్తూ రాక్షస ఆనందం పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, అతని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డీహెచ్‌పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులపై పోలీస్‌స్టేషన్లు జరిగినదాడిపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దళిత యువకులను బట్టలు లేకుండా నిలబెడుతా అని ఒకరికి మాట ఇచ్చాను అని దాడి చేసిన ఎస్సై రాజేష్ వారి సిబ్బందిని డిస్మిస్ చేయాలన్నారు. ఇంత జరుగుతున్నా మంత్రి కేటీఆర్ మాట్లాడక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు విపరీతంగా పెరుగుతున్నవి అని దీనికి ముఖ్య కారణం పోలీస్ స్టేషన్స్ లలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులకు స్టేషన్ బెయిలు లు ఇచ్చి భయం లేకుండా కేసులను నీరు గార్చే కుట్రలు జరుగుచున్నవని అన్నారు. ఇలాంటివి పునరావృతం జరిగితే రానున్న ఎన్నికల్లో అధికార పార్టీని మట్టిలో కలుపడం దళితులకు తెలుసని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

టమాట బుట్టల పంపిణీ చేసిన రాజనాల

వినూత్నరీతిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47వ జన్మదినాన్ని వరంగల్ తూర్పు నియోజక వర్గం లోని చౌరస్తా సెంటర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి వినూత్నరీతిలో టమాటాలను మహిళ లకు బుట్టలతో సహా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు కేటీఆర్ రాష్ట్రానికి ఎనలేని కృషిచేస్తూ యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రపంచ దేశాల నుండి పెద్దపెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు. ఈ కంపెనీల ద్వారా రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎల్లవేళలా పేద ప్రజలకు అందుబాటులో ఉంటున్న కేటీఆర్ రాబోయే రోజుల్లో సీఎం పీఠాన్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల అభిలాష్, పోలేపాక ప్రసాద్, మాగంటి శివకుమార్, రాజశేఖర్, శివపటేల్, కుమార్, సంజుతో, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

వ్యాధినిరోధక టీకాలపై శిక్షణ

నవతెలంగాణ-మట్టెవాడ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వరంగల్ హనుమ కొండ అధికారులు సం యుక్త అధ్యక్షతన వ్యాధి ని రోధక టీకాలు కార్యక్ర మా నికి సంబంధించి యూ-విన్ పోర్టల్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్ర మాన్ని జిల్లా కార్యాలయం మీటింగ్ హాల్లో సోమవారం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ కే.వెంకటరమణ డాక్టర్ సాంబశివరావు, వెంకటరణ లు మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, మెడికల్ ఆఫీసర్లు ,సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.